VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : గురువారం 10.09.2026

సంపుటి : 09 సంచిక : 91, పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



## కాళోజీ జయంతి - తెలంగాణ భాషా దినోత్సవం శుభాకాంక్షలు

- తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

## దళితుల గౌరవాన్ని కించపరిచేలా బీఆర్ఎస్ వైఖరి

- అంటరానితనాన్ని ప్రోత్సహించే చర్యలకు పాల్పడటం దురదృష్టకరం
- గవర్నర్‌కు కాంగ్రెస్ మంత్రులు, ప్రజాప్రతినిధుల వినతి

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబరు 9:**

శాసనసభలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, అసెంబ్లీ వెలుపల పోలీసులతో ఘర్షణకు దిగడం, దళితులు నడిచిన రహదారులను పసుపునీళ్లు, పాలతో శుద్ధి చేయడం వంటి ఘటనలతో బీఆర్ఎస్ తన దళిత వ్యతిరేక, మహిళల పట్ల గౌరవం లేని వైఖరిని బయటపెట్టిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలకు తావులేదని పేర్కొంటూ.. దళితులు, మహిళల గౌరవం, ఆత్మగౌరవం, భద్రతకు భరోసా



కల్పించేలా జోక్యం చేసుకోవాలని గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లాను కోరారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డా. కవంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తదితరులు బుధవారం సాయంత్రం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

▶ మిగతా 2లో

## కార్మికులకు కనీస వేతనాల పెంపు..
# 1.10 కోట్ల మందికి ప్రయోజనం

- గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచలేదు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 73 కేటగిరీలుగా విభజించి కొత్త కనీస వేతనాల అమలు చేశాం
- మున్సిపల్ కార్పొరేషన్లకు జోన్-1, మున్సిపాలిటీలకు జోన్-2, గ్రామీణ ప్రాంతాలకు జోన్-3
- కాంట్రాక్ట్ కార్మికులకూ కొత్త వేతనాలు వర్తింపు
- శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 9:**

రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలను గణనీయంగా పెంచిందని శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. కొత్త కనీస వేతనాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.10 కోట్ల మంది



కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు.కార్మికులను అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా నాలుగు కేటగిరీలుగా వర్గీకరించినట్లు మంత్రి తెలిపారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది డ్రామా రాజకీయాలు

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**భద్రాచలం వెలుతురు సెప్టెంబర్ 09:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు శక్తివంతమైన మంత్రులు ఉన్నప్పటికీ, జిల్లా అభివృద్ధి మాత్రం శూన్యమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. భద్రాచలంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర



స్థాయిలో మండిపడ్డారు.

## ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసమే యాప్

- రైతాంగ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దీనిని కొనసాగిస్తాము.
- శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

యూరియా, ఇతర సబ్సిడీ ఎరువులు నిజమైన రైతులకు పారదర్శకంగా, అవసరమైన మేరకు అందించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేసే ప్రసక్తే లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. యాప్ అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, భవిష్యత్‌లో రైతులకు మరింత సులభంగా,



సమర్థవంతంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఈ రోజు శాసన మండలిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా పలు వురు సభ్యులు యూరియా సరఫరా, యాప్ ద్వారా బుకింగ్, కౌలు రైతుల ఇబ్బందులు, సొసైటీలకు యూరియా రవాణా చార్జీలు, సాంకేతిక సమస్యలు అంశాలను ప్రస్తావించారు. వాటిపై మంత్రి సమగ్రంగా వివరణ ఇచ్చారు.

## దళితులను అవమానిస్తే సహించేది లేదు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సభాపతిని అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు
- కుట్రకు పాల్పడిన వారందరిపై సమగ్ర విచారణ జరిపిస్తాం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 9:**

కాంగ్రెస్ పార్టీ అంటే దేశంలోని కోట్లాది ప్రజలకు నమ్మకం, భరోసా అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అనేక దూరదృష్టి నిర్ణయాలు తీసుకుందని, దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పాత్రను అర్థం



చేసుకోవాలంటే పాకిస్తాన్, బంగ్లాదేశ్ సహా పొరుగు దేశాల పరిస్థితులను కూడా పరిశీలించాలని సూచించారు.శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విధానమని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

## అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ గంగారామ్ బాబా , శివాలయమును సందర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

ఆదిలాబాద్ లోని అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ గంగారామ్ బాబా మఠము, శివాలయమును ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మఠము ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన మండపాన్ని పూజలు నిర్వహించి ప్రారంభించారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవని, భారతదేశంలో పుట్టడం మన అదృష్టమని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాల వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయన్నారు. ధర్మం వైపు నిలబడినప్పుడు ఇలాంటి కష్టాలు రావని అన్నారు. కౌన్సిలర్ రేవతి హనుమాన్లు ఉన్నారు.



## నారాయణపేట నేతన్నల సంక్షోభం... అండగా నిలుస్తామన్న జనసేన..

- నేతన్నల సమస్యలు పరిష్కరించాలని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి హైందవి రెడ్డి డిమాండ్...

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

నారాయణపేట ప్రాంతంలోని చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై జనసేన పార్టీ స్పందించింది. తెలంగాణలో కష్టాల్లో ఉన్న నేతన్నలకు జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని జనసేన పార్టీ అధికార ప్రతినిధి హైందవి రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్రంలో చేనేత రంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆమె విమర్శించారు. ఉపాధి లేక, సరైన గిట్టుబాటు ధరలు లభించక నేతన్నలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నారాయణపేట నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ముందుకు రావాలని, వారికి తగిన ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక భద్రత కల్పించేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం స్పందించే వరకు జనసేన పార్టీ తరఫున వారికి మద్దతుగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## అసెంబ్లీలో ఉద్రిక్తత.. సభ నుంచి బీజేపీ ఎమ్మెల్యేల వాకౌట్

- ప్రజా సమస్యలను గాలికొదిలేశారు: బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

తెలంగాణ శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రభుత్వం చర్చించడం లేదని విమర్శిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.



## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరు కానున్న ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం
- సానుకూలంగా స్పందించిన ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్
- తెలంగాణ బియ్యం ఎగుమతుల విస్తరణకు సానుకూల స్పందన
- మాంస ఉత్పత్తులు, నాణ్యమైన



విత్తనాల కొనుగోలుపైనా ఆసక్తి

**న్యూఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 9, :**

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్
- తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




## సమాచార శాఖలో మట్టి గణపతుల పంపిణీ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

పర్యావరణ పరిరక్షణ గాను మట్టి వినాయకుడిని పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి పేర్కొన్నారు. నేడు సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగులకు మట్టి గణపతి ప్రతిమల పంపిణీని కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముకుంద రెడ్డి మాట్లాడుతూ, పండుగలను పర్యావరణ పరిరక్షణలో భాగంగా భాద్యతాయుతంగా జరుపుకోవాలని అన్నారు. జల వనరుల పరిరక్షణ కాలుష్య నివారణకు కేవలం మట్టి గణపతి మాత్రమే పూజించాలని



పేర్కొన్నారు. ఈ ఉచిత గణపతి ప్రతిమల కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్ జగన్ తో పాటు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గాలికొదిలేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ వీధి నాటకాలు

- అసెంబ్లీలో ప్రజల పక్షాన నిలిచింది బీజేపీ మాత్రమే: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

గత మూడు రోజులుగా తెలంగాణ శాసనసభ, శాసన మండలి వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆడు తున్న కపట నాటకాలను యావత్ తెలంగాణ సమా జం అసహ్యించుకుంటోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. చట్టసభల సమావేశాలు ప్రారంభమవుతున్నాయంటే తమ బతుకులు మారేలా ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుందని తెలంగాణ ప్రజలు, వివిధ వర్గాల ప్రజానీకం ఆశగా ఎదురుచూస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆశలను వమ్ము చేస్తూ, అసెంబ్లీని ఈ రెండు పార్టీలు తమ వ్యక్తిగత దూషణలకు, రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్–బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న నాటకీయ రాజకీయ పరిణామాలను ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రస్తుతం బీజేపీ శాసనసభాపక్షానికి, పార్టీ ఎమ్మెల్యేలకు రాష్ట్రవ్యాప్తంగా నిత్యం వేలాదిగా ప్రజా సమస్యల అర్జీలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. లక్షలాది మంది నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన రూ. వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, సామాన్య ప్రజలను తీవ్ర గందరగోళానికి గురిచేస్తున్న వివాదాస్పద '22A' నిషేధిత



భూముల జాబితా అంశం, ఉద్యోగుల సమస్యలైన పెండింగ్ డీఏలు, పీఆర్సీ అమలుతో పాటు..

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

చాకలి ఐలమ్మ ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట పటిమ తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక అన్యాయం, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.భూమి, భుక్తి, విముక్తి కోసం నాటి నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయురాలని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మ గౌరవాన్ని మరింత బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మ గౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, ఆమె త్యాగాలను స్మరించుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ గారు పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యలను గాలికొదిలేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ వీధి నాటకాలు

.. రాష్ట్ర ఆర్థిక, సామాజిక సంక్షోభాలపై సభలో చర్చించాల్సిన అత్యవసర పరిస్థితి ఉందని స్పష్టం చేశారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని అరాచకాల నుంచి విముక్తిని, మార్పును కోరుకుని ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే.. పోయిన బీఆర్ఎస్ లాగే ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ కూడా ప్రజాద్రోహ విధానాలను అవలంబిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక తీవ్ర సమస్యలకు మూలకారణం గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలేనని నిలదీశారు. తమ పాపాలు, వైఫల్యాలు, అసమర్థత బయటపడకుండా ఉండేందుకు ఇరుపార్టీలు అసెంబ్లీని పక్కదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. పరస్పర బూతుల తిట్ల పురాణంతో, కేవలం టీఆర్పీలు, కెమెరా పబ్లిసిటీ స్టంట్ల కోసమే సభా సమయాన్ని వృథా చేస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీ వెల్‌లో బీజేపీ పక్షాన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 22A నిషేధిత భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా తీర్మానాలను కూడా చర్చకు రాకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ అడ్డుకున్నాయని రాంచందర్ రావు గారు గుర్తుచేశారు. ఇప్పటికైనా ఈ రెండు పార్టీలు తమ రాజకీయ స్వార్థాన్ని, నాటకాలను పక్కనపెట్టి, మిగిలిన మూడు రోజుల అసెంబ్లీ సమావేశాలనైనా ప్రజా సమస్యలపై చర్చించేందుకు సద్వినియోగం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం కొనసాగుతుందని, కాంగ్రెస్–బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

## కార్మికులకు కనీస వేతనాల పెంపు.. 1.10 కోట్ల మందికి ప్రయోజనం

వేతనాల నిర్ణయం కోసం రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించినట్లు చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్లను జోన్–1లో, మున్సిపాలిటీలను జోన్–2లో, గ్రామీణ మరియు ఇతర ప్రాంతాలను జోన్–3లో చేర్చినట్లు వివరించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాల సవరణపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సి ఉన్నప్పటికీ.. గత ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. కేవలం డీఏకు సంబంధించిన వివిధ వేరియబుల్స్‌లో మార్పులు చేయడం తప్ప కార్మికుల కనీస వేతనాల పెంపుపై దృష్టి పెట్టలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీస వేతనాల సవరణకు చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. నోటిఫికేషన్లు జారీ చేసి, కనీస వేతనాల బోర్డును ఏర్పాటు చేసి, దాని సిఫారసులను తీసుకున్నామని చెప్పారు. అనంతరం 2025 జూన్ 27న క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.కనీస వేతనాల పెంపుపై పరిశ్రమల ప్రతినిధులు, సీఐఐతో పాటు ఇతర ఇండస్ట్రీ ఆర్గనైజేషన్లతో చర్చలు జరిపినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కార్మికులతోనూ చర్చించిన తర్వాత అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కనీస వేతనాలను సవరించినట్లు చెప్పారు.కోర్ ఏరియాలో రూ.10,900గా ఉన్న కనీస వేతనాన్ని రూ.14,000కు పెంచినట్లు మంత్రి తెలిపారు. జోన్–2లో రూ.15,000, జోన్–1లో రూ.16,000గా కనీస వేతనాలను నిర్ణయించినట్లు వెల్లడించారు. మొత్తం 73 కేటగిరీలుగా విభజించి సంబంధిత కేటగిరీలకు కొత్త కనీస వేతనాలను వర్తింపజేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.కొత్తగా సవరించిన కనీస వేతనాలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.10 కోట్ల మంది కార్మికులకు వర్తిస్తాయని మంత్రి తెలిపారు. స్కిల్డ్ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన వేతనాలు వర్తిస్తాయని చెప్పారు. అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ కార్మికులకు సంబంధించిన వివరాలు లేబర్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన జీఓ నంబర్ 6లో పొందుపరిచినట్లు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సవరించిన కనీస వేతనాలు వర్తిస్తాయని మంత్రి తెలిపారు. ఒకసారి నిర్ణయించిన కనీస వేతనాలు కార్మికులకు హక్కుగా మారతాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం తక్కువ వేతనాలు ఇస్తున్న సంస్థలు, యాజమాన్యాలు సవరించిన కనీస వేతనాలను అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే పెంచిన వేతనాలను తిరిగి తగ్గించడం మాత్రం కార్మిక వ్యతిరేక చర్య అని అన్నారు.కొన్ని మున్సిపాలిటీలు, సంస్థల్లో సవరించిన కనీస వేతనాలు అమలు కావడం లేదన్న సభ్యుల ప్రశ్నలపై మంత్రి స్పందించారు. అలాంటి సంస్థల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే కార్మిక శాఖ ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇక్రిసాట్‌లోనూ కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. డీమార్ట్‌లోనూ కనీస వేతనాలు అమలు కావడం లేదన్న ఫిర్యాదులపై నోటీసులు జారీ చేసి, సవరించిన వేతనాలు తప్పనిసరిగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.కనీస వేతనాల అమలులో ఎక్కడైనా ఉల్లంఘనలు ఉంటే తమ శాఖకు సమాచారం అందించాలని సభ్యులను కోరారు. కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.

## అసెంబ్లీలో ఉద్రిక్తత.. సభ నుంచి బీజేపీ ఎమ్మెల్యేల వాకౌట్

**సభలో బీజేపీ లేవనెత్తిన ప్రధానాంశాలు మరియు విమర్శలు:**

**రైతులు, విద్యార్థుల కష్టాలు:**

రాష్ట్రంలో రైతు సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు తీవ్రంగా ఎదురుచూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

**భూ సమస్యలు:**

22ఏ, భూ భారతి చట్టాల వల్ల ప్రజలు తమ భూములు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ అంశంపై పూర్తి స్థాయి చర్చ జరగాలని డిమాండ్ చేశారు.

**ఎజెండాలో గందరగోళం:**

సభ ఎజెండాను రాత్రి 11 గంటల తర్వాత ఇస్తున్నారని, సబ్జెక్టుపై కనీస క్లారిటీ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఐదు రోజుల్లో ఇప్పటికే మూడు రోజులు గడిచిపోయినా, కనీసం ఒక్క ప్రజా సమస్యపై కూడా సభలో చర్చ జరగలేదని మండిపడ్డారు. కరెంటు సమస్యలు, ఇచ్చిన హామీలపై వెంటనే చర్చ జరగాలని కోరారు.

**కాంగ్రెస్ - బీఆర్ఎస్ బంధంపై విమర్శలు:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని, గతంలో పొత్తులో భాగంగానే మంత్రి పదవి అనుభవించింది కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని విమర్శించారు. అలాంటిది బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనడం హాస్యాస్పదమన్నారు.ప్రభుత్వం తీరు మారకపోవడంతో పాటు ప్రజా సమస్యలపై చర్చించే వాతావరణం లేనందున నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు బీజేపీ ఎమ్మెల్యేలు ప్రకటించారు.

## దళితుల గౌరవాన్ని కించపరిచేలా బీఆర్ఎస్ వైఖరి

**శాసనసభలో స్పీకర్‌పై వ్యాఖ్యలు**

సెప్టెంబరు 8న శాసనసభలో జరిగిన పరిణామాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు తాతా మధు, నవీన్‌రెడ్డి శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన మృతిచెందిన తల్లిని ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు దళిత సమాజాన్ని, మహిళలను తీవ్రంగా బాధించాయని తెలిపారు.

**పోలీసులతో ఘర్షణ**

అసెంబ్లీ వెలుపల కూడా బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టేలా వ్యవహరించారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు చొక్కా విప్పి పోలీసులపైకి విసిరారని, అనంతరం పలువురు నేతలు పోలీసులతో ఘర్షణకు దిగారని పేర్కొన్నారు. విధుల్లో ఉన్న మహిళా పోలీసు సిబ్బందితోనూ అనుచితంగా వ్యవహరించారని ఆరోపించారు.

**దళితులు నడిచిన రహదారులకు పసుపునీళ్లు, పాలు**

దళితులు శాంతియుతంగా ఎర్రవల్లి వైపు వెళ్లి బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు క్షమాపణ చెప్పాలని కోరారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. అయితే వారు నడిచిన రహదారులపై పసుపునీళ్లు, పాలు చల్లి శుద్ధి చేయడం ద్వారా బీఆర్ఎస్ నేతలు అంటరానితనాన్ని ప్రోత్సహించే మధ్యయుగ భావజాలాన్ని ప్రదర్శించారని విమర్శించారు.ఈ ఘటనకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం మరింత ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు."అంటరానితనం రాజ్యమేలిన చీకటి రోజుల్లోకి తెలంగాణను, దేశాన్ని తీసుకెళ్లేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తోంది" అని కాంగ్రెస్ నేతలు వినతిపత్రంలో పేర్కొన్నారు.

**దళితులకు ఇచ్చిన హామీలేవీ నెరవేర్చలేదు**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో దళితులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామన్న హామీని అమలు చేయలేదని, దళిత సామాజిక వర్గానికి చెందిన తాటికొండ రాజయ్యను ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించిందని పేర్కొన్నారు. మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న హామీని అమలు చేయలేదని విమర్శించారు.దళిత బంధు పథకాన్ని ఎన్నికల ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించిన కాంగ్రెస్ నేతలు.. ఎస్సీ ఉప ప్రణాళిక కింద రూ.1,296 కోట్ల నిధులను ఖర్చు చేయకుండా మిగిల్చారని పేర్కొన్నారు.

**కుట్రదారులపైనా చర్యలు తీసుకోవాలి**

శాసనసభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారితోపాటు, అసెంబ్లీ వెలుపల జరిగిన ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు గవర్నర్‌ను కోరారు. కేవలం ఘటనల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న వారిపైనే కాకుండా.. వాటి వెనుక ఉన్న అసలు బాధ్యులు, బీఆర్ఎస్ అగ్రనాయకత్వంపైనా చర్యలు తీసుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.దళితులు, మహిళల గౌరవం, ఆత్మగౌరవాన్ని కాపాడటంతోపాటు రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరారు.

## దళితులను అవమానిస్తే సహించేది లేదు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఈ విషయంపై ఖర్గే రాజ్యసభలో భావోద్వేగంతో ప్రధానిని ప్రశ్నించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు రాష్ట్రపతిని కలిసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు.

**సభను అడ్డుకునేందుకు కుట్ర చేశారు**

విద్యా రంగంలోని అక్రమాలు, ధరణి అంశాలు, 22 ఏళ్ల పాలనకు సంబంధించిన అంశాలపై శాసనసభలో చర్చించాలని ప్రభుత్వం భావించిందని సీఎం చెప్పారు. అయితే, చర్చ జరిగితే గత పదేళ్ల పాలనలో జరిగిన పరిణామాలు, అప్పులు, ప్రజలకు ఎదురైన సమస్యలు వెలుగులోకి వస్తాయనే భయంతో ప్రతిపక్షం సభా కార్యక్రమాలను అడ్డుకునేందుకు కుట్ర చేసిందని ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లో కుట్ర చేసి కొంతమంది సభ్యులను సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించేలా ఉసిగొల్పారని సీఎం పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

**సభాపతిని అవమానించడం ప్రజాస్వామ్యానికి అవమానం**

ఉన్మాదంతో కొంతమంది సభ్యులు అధికారులపై దాడులకు పాల్పడటమే కాకుండా సభాపతి కుర్చీని అవమానించేలా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు. వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులను, తల్లిని కూడా అవమానించేలా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా బాధించిందన్నారు.మహిళలను శక్తిగా కొలిచే సమాజం మనదని, భారతదేశాన్ని భారతమాతగా, తెలంగాణను తెలంగాణ తల్లిగా గౌరవించే సంస్కృతి మనదని సీఎం చెప్పారు. సభాపతి స్థానంలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ మనసును గాయపరిచేలా వ్యవహరించడం సరికాదన్నారు.ప్రతిపక్ష నేత కేసీఆర్ సభాపతికి క్షమాపణ చెప్పి, తన పార్టీ సభ్యులతో కూడా క్షమాపణ చెప్పించి సభా కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూస్తారని అందరూ భావించారని, అయితే అందుకు భిన్నంగా మరింత దూకుడుగా వ్యవహరించారని సీఎం విమర్శించారు.

**దళితుల నిరసనను అవమానించడం దురదృష్టకరం**

ఫామ్‌హౌస్‌లో జరిగిన కుట్రకు నిరసనగా ప్రజాస్వామ్యవాదులు అక్కడికి వెళ్లి డప్పు దరువులతో శాంతియుతంగా నిరసన తెలిపారని ముఖ్యమంత్రి తెలిపారు. దళిత సోదరులు తమ భావాలను వ్యక్తం చేసేందుకు డప్పును ఒక సాధనంగా ఉపయోగిస్తారని చెప్పారు.నిరసనకు వచ్చిన వారిని అవమానించకుండా, దూషించకుండా వారి సమస్యను వినాల్సిన బాధ్యత ప్రతిపక్ష నాయకుడిపై ఉందన్నారు. వారిని లోపలికి పిలిచి మాట్లాడి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయాల్సి ఉండగా, అందుకు భిన్నంగా దళితులు నడిచిన నేలను 'శుద్ధి' చేయాలని ఆదేశించడం తీవ్ర అవమానకరమని సీఎం అన్నారు."ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేదా? దళితులు నడిచిన నేలను శుద్ధి చేయాల్సిన అవసరం ఏముంది?" అని ప్రశ్నించారు.

**శుద్ధి చేయాల్సింది నేల కాదు.. అంటరానితనపు ఆలోచనలు**

దళితులు నడిచిన నేలను శుద్ధి చేయాలని చెప్పడం వెనుక ఉన్న భావజాలాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా తప్పుబట్టారు."దళితుడు దుక్కి దున్ని పంట పండిస్తేనే సమాజం కడుపు నిండుతుంది. శుద్ధి చేయాల్సింది దళితులు నడిచిన నేలను కాదు.. అహంకారాన్ని, అంటరానితనపు ఆలోచనలను. దొర అహంకారంతో కూడిన మనస్తత్వాన్ని మార్చుకోవాలి" అని సీఎం అన్నారు.సమాజంలో అశాంతిని సృష్టించి, వర్గాల మధ్య వైరాన్ని పెంచే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ధనబలంతో వ్యవస్థలను ప్రభావితం చేయాలని ప్రయత్నించడం సరికాదన్నారు.

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం చర్యలు**


సభాపతిని అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. జరిగిన తప్పును అంగీకరించి క్షమాపణ చెప్పడం ద్వారా ఎవరూ చిన్నవారు కారని అన్నారు.మల్లికార్జున ఖర్గేకు జరిగిన అవమానం, గడ్డం ప్రసాద్ కుమార్‌కు జరిగిన అవమానం సమాజానికి జరిగిన అవమానంగానే భావించాలని సీఎం పేర్కొన్నారు. సమాజంలోని కొంతమంది మనసుల్లో పేరుకుపోయిన మనువాద భావజాలంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం నిబంధనల ప్రకారం ఎంతటి వారైనా విచారణకు లోబడి, తప్పు రుజువైతే చట్టప్రకారం శిక్షించబడతారని స్పష్టం చేశారు. కుట్రకు పాల్పడిన వారితో పాటు, కుట్రలో భాగస్వాములైన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సెప్టెంబర్ 6న జరిగిన ఘటన నుంచి అనంతరం చోటుచేసుకున్న అన్ని పరిణామాలను సమగ్రంగా పరిశీలించి, బాధ్యులందరిపై సంపూర్ణ విచారణ జరిపి, అవసరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం వెల్లడించారు.

**సభాపతి మానసిక ధైర్యం కోల్పోవద్దు**

సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మానసిక ధైర్యం కోల్పోవద్దని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఆయన మనసును గాయపరిచిన వారిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.చట్టాలు, సెక్షన్లను అడ్డుపెట్టుకుని కొంతమంది బెయిల్ పొందవచ్చు. కానీ తెలంగాణ సమాజం మాత్రం ఈ అవమానాన్ని మరిచిపోదు అని సీఎం అన్నారు. రజాకార్లను ఎదుర్కొని తరిమికొట్టిన పోరాట చరిత్ర తెలంగాణ గడ్డకు ఉందని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. సభాపతికి ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరు కానున్న ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్

- **అంతర్జాతీయ విపణిలో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు విస్తృత అవకాశాలు**



**న్యూఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 9, :**

తెలంగాణను ప్రపంచ పెట్టుబడులు, వ్యవసాయ వాణిజ్యం, పారిశ్రామిక అవకాశాలకు ప్రధాన గమ్యస్థానంగా నిలిపే లక్ష్యంతో 2026 డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక "తెలంగాణ రైజింగ్ సమ్మిట్"కు హాజరుకావాల్సిందిగా ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ జూనియర్‌ను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు.న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ఉదయం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత, ఉత్పాదక సామర్థ్యం, ఎగుమతి అవకాశాలను ఆయనకు వివరించడంతోపాటు తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లక్ష్యాలు, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులను భారీగా పెంచడం, ఇరు ప్రాంతాల మధ్య వ్యవసాయ వాణిజ్య సంబంధాలను మరింత విస్తరించడం, దీర్ఘకాలిక వాణిజ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ నుంచి పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన మాంస ఉత్పత్తులు, అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విత్తనాల కొనుగోలుపైనా శ్రీ ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ జూనియర్ ఆసక్తి వ్యక్తం చేశారని తెలిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలు, విస్తారమైన ఉత్పత్తి సామర్థ్యం, నాణ్యతతో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించగలవని ఆయన పేర్కొన్నారు."తెలంగాణ రైతు పండించిన ధాన్యానికి అంతర్జాతీయ మార్కెట్ ద్వారాలు తెరవడమే మా ప్రభుత్వ లక్ష్యం. బియ్యం ఎగుమతులు విస్తరించడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు లభించడంతోపాటు రైస్‌మిల్లర్లు, విత్తన కంపెనీలు, మాంస ఉత్పత్తిదారులు, ఆహారశుద్ధి పరిశ్రమలకు అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వ్యవసాయాన్ని కేవలం జీవనాధారంగా కాకుండా ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానమైన లాభసాటి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ రైజింగ్ సమ్మిట్ రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలకు అంతర్జాతీయ వేదికగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయం, ఆహారశుద్ధి, విత్తనోత్పత్తి, ఎగుమతులు, సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడుల రంగాల్లో తెలంగాణ–ఫిలిప్పీన్స్ మధ్య నూతన భాగస్వామ్యానికి ఈ సమ్మిట్ బలమైన పునాది వేస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# స్పీకర్‌ను అవమానించి.. పసుపు నీళ్లతో శుద్ధి చేయడమా?

- దళితులపై బీఆర్ఎస్‌కు ఉన్న చిన్నచూపునకు ఇదే నిదర్శనం
- బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- మాజీ సీఎం కేసీఆర్ గారు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- అసెంబ్లీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబరు 9:**

గౌరవ స్పీకర్‌ను అవమానించిన ఘటనపై పశ్చాత్తాపం వ్యక్తం చేయాల్సింది పోయి, ఆయనకు సంబంధించిన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం అత్యంత హేయమైన చర్య అని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం సాధించుకున్న రాష్ట్రంలో దళితుల పట్ల ఇలాంటి వివక్ష, చిన్నచూపు ప్రదర్శించడం యావత్ తెలంగాణ సమాజం తలదించుకునే ఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం శాసన సభలో ఈ అంశంపై మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ..గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నాయకత్వం తమ కార్యకర్తల ద్వారా పసుపు నీళ్లతో శుద్ధీకరణ చేయించడం వారి ఆలోచనా విధానానికి అద్దం పడుతోందని మంత్రి అన్నారు.తెలంగాణను సాధించుకున్నది ఆత్మగౌరవం కోసం అని, కానీ నేడు అదే తెలంగాణలో సామాజిక వివక్షకు చోటు కల్పించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు."స్పీకర్‌ను అవమానించి.. పశువుల నీళ్లతో శుద్ధి చేయడం దళితులపై బీఆర్ఎస్‌కు ఉన్న చిన్నచూపునకు నిదర్శనం" అని మంత్రి అడ్లూరి వ్యాఖ్యానించారు.ఈ ఘటన కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, స్పీకర్ పదవిని, శాసనసభ గౌరవాన్ని, ఒక సామాజిక వర్గం మనోభావాలను దెబ్బతీయడమేనని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని లక్షలాది దళితుల మనోభావాలను ఈ ఘటన తీవ్రంగా గాయపరిచిందని అన్నారు.పసుపు నీళ్లతో శుద్ధి చేయడం ఎంతవరకు సమంజసమో బీఆర్ఎస్ నాయకత్వం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం చెబుతారని ప్రశ్నించారు. హరీశ్‌రావు, కేటీఆర్ ఈ చర్యను సమర్థిస్తారా అని నిలదీశారు.స్పీకర్‌పై జరిగిన అవమానకర ఘటనపై బీఆర్ఎస్ నాయకత్వంలో కనీస పశ్చాత్తాపం కనిపించడం లేదని విమర్శించారు.జరిగిన తప్పును అంగీకరించి క్షమాపణ చెప్పాల్సింది పోయి, శుద్ధీకరణ పేరుతో మరోసారి అవమానకర చర్యలకు పాల్పడటం మరింత దారుణమని అన్నారు.అసలు ఘటనపై క్షమాపణ చెప్పాల్సిన బీఆర్ఎస్ నాయకత్వం సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ప్రతిపక్షానికి ఉందని, ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే స్వేచ్ఛ కూడా ఉందని చెప్పారు.అయితే, రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తులను అవమానించడం, రాజ్యాంగబద్ధ పదవులను కించపరచడం ఏమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు.ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి రాజకీయ పార్టీ గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు.శాసనసభ్యులు హుందాతనాన్ని విడిచి ఇష్టానుసారంగా మాట్లాడటం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు.తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ఇలాంటి వివక్షాపూరిత ఘటనలు జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు.దళితులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల పట్ల చిన్నచూపు చూపే ఇటువంటి చర్యలను తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదని హెచ్చరించారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా స్పందించి, జరిగిన ఘటనపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# స్టైఫండ్ డబుల్.. ఆయుష్ విద్యార్థులకు సర్కార్ గుడ్‌న్యూస్

- స్టైఫండ్స్ భారీగా పెంచుతూ జీవో జారీ
- సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన స్టూడెంట్స్..
- విద్యార్థులకు జీవో కాపి అందజేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, నేచురోపతి విభాగాల్లోని హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థుల స్టైఫండ్లను భారీగా పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇప్పటివరకు హౌస్ సర్జన్లకు నెలకు రూ.13,754గా ఉన్న స్టైఫండ్‌ను రూ.29,792కు పెంచారు. పీజీ విద్యార్థుల స్టైఫండ్ 34,385 నుంచి 74,482కు పెరిగింది. స్టైఫండ్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయుష్ విద్యార్థులు, డాక్టర్లు బుధవారం మధ్యాహ్నం, సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు పెంచిన స్టైఫండ్‌కు సంబంధించిన జీఓ కాపీని అందజేశారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్కసారి కూడా తమ స్టైఫండ్ పెంచలేదని, దీంతో ఆయుష్ విద్యార్థులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటిది ఇప్పుడు అల్లోపతి మెడికోలతో సమానంగా తమ స్టైఫండ్‌ను పెంచడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తమ సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆయుష్ విద్యార్థులు, డాక్టర్ల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**ఆయుష్‌కు మరింత ఆదరణ పెరగాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ**

ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన మంత్రి దామోదర్ రాజనర్సింహ వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్‌లో మంచి వైద్యులుగా ఎదిగి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. యువతే దేశ భవిష్యత్తు.. విద్యార్థులే భావి పౌరులు అని మంత్రి అన్నారు. విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజంలో గుణాత్మక మార్పుకు విద్య పునాది అని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో రాష్ట్రంలో ఆయుష్ వైద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కీలక చర్యలు చేపట్టిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 700 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లను నియమించి, ప్రజలకు యోగా, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఆయుర్వేదం, హోమియోపతి, యునాని విభాగాల్లో 138 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించి, ఆయుష్ వైద్య విద్య, బోధన వ్యవస్థను మరింత బలోపేతం చేశామని పేర్కొన్నారు. సిద్ధిపేట్, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్ జిల్లాల్లో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రులను ఏర్పాటు చేసి, ఆయుష్ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేశామని తెలిపారు. కరీంనగర్‌లో రూ.15 కోట్ల వ్యయంతో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టామని మంత్రి తెలిపారు. ఈ హాస్పిటల్ ద్వారా ఆయుష్ వైద్య సేవలను మరింత విస్తరించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ఆయుష్ ఆసుపత్రులు, క్లినిక్‌లను దశలవారీగా అప్‌గ్రేడ్ చేస్తూ, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.ఆయుష్ వైద్య విధానాలకు ప్రజల్లో మరింత ఆదరణ పెరిగేలా విద్యార్థులు, యువ వైద్యులు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఆయుష్ వైద్య విధానాలపై శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కొత్త చికిత్సా విధానాలు, ఔషధాలపై పరిశోధన చేసి ఆయుష్ వైద్య విధానాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. "మీరు చదువుతో ఆగిపోవద్దు.. పరిశోధన వైపు కూడా అడుగులు వేయాలి. మన సంప్రదాయ వైద్య విజ్ఞానాన్ని ఆధునిక పరిశోధనతో అనుసంధానం చేసి ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యత యువ వైద్యులపై ఉంది" అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.పేదలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయుష్ వైద్యులు కీలక పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో
# జనసేన లీగల్ సెల్ 'చాయ్ పే చర్చ'..

- వీర మహిళలు, సైనికులకు అండగా లీగల్ సెల్ విస్తరణ
- జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి హైందవి రెడ్డి



**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 09:**

రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో జనసేన లీగల్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం రోజున 'చాయ్ పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి హైందవి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక న్యాయవాదులతో కలిసి ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా హైందవి రెడ్డి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో జనసేన లీగల్ సెల్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న జనసేన సైనికులు మరియు వీర మహిళలకు పూర్తిస్థాయిలో న్యాయపరమైన భరోసా కల్పించాలని, వారిలో మనోధైర్యం నింపేలా లీగల్ సెల్ సేవలను విస్తరించాలని కోరారు. పార్టీ శ్రేణులకు ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఎదురైనా లీగల్ సెల్ అండగా ఉంటుందనే భరోసా కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొని, లీగల్ సెల్ భవిష్యత్తు కార్యాచరణ , పార్టీ శ్రేణులకు అందించాల్సిన న్యాయ సహాయంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# స్నేహితురాలి భర్తకు మెరుగైన చికిత్స కోసం 26500/- ఆర్థిక సాయం

**మోత్కూర్, సెప్టెంబర్ 09,వెలుతురు :**

మోత్కూర్ విశ్వభారతి ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థిని పట్టూరి సువర్ణ భర్త భద్రయ్య గుండెకు సంబంధించిన సమస్యతో హైద్రాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సువర్ణ స్నేహితులు తమ వంతుగా 26500/- లను సేకరించారు. ఈరోజు మోత్కూర్ లో స్థానికంగా అందుబాటులో ఉన్న స్నేహితులు అందజేశారు. విశ్వభారతి స్కూల్ భాగస్వామి పురుగుల రాములు చేతుల మీదుగా సువర్ణ కు అందజేశారు.ఈ సందర్భంగా పురుగుల రాములు మాట్లాడుతూ స్నేహితులు కష్ట కాలంలో ఉన్నపుడు ఇలా స్నేహితులంతా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, నోముల రమేష్ నేత, కట్ట ఇందిరా జ్యోతి, సంద చంద్రశేఖర్



పాల్గొన్నారు.ఈ సందర్భంగా సువర్ణ తన ఎస్సెస్సి బ్యాచ్ మిత్రులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# కూలీ తల్లి బిడ్డకు డాక్టరేట్!

- పేపర్‌బాయ్ నుండి డాక్టరేట్ వరకు..
- పేదరికాన్ని జయించి ఉస్మానియా నుంచి పీహెచ్‌డీ
- ఉద్యమాల గడ్డపై ప్రశ్నించే గొంతుక..
- ఉద్యోగం కంటే ప్రజా ఉద్యమానికే ప్రాధాన్యం
- దళిత, బహుజన హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నత విద్య
- లాఠీ దెబ్బలు.. కేసులు.. దాడులు హత్యాయత్నాలు అయినా వెనకడుగు వేయని నైజం!
- గల్లీ నుంచి ఢిల్లీ దాకా సమస్యలపై పోరాటం
- రిజర్వేషన్లపై పరిశోధనతో డాక్టరేట్ సాధించిన పాల్వాయి నగేష్
- కష్టాలను జయించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన ప్రస్థానం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

పేదరికం.. కుటుంబ బాధ్యతలు.. కూలీ పనులు.. పేపర్లు వేసిన రోజులు.. మరోవైపు ప్రజా సమస్యలపై పోరాటం.. ఇవేవీ ఆయన లక్ష్యానికి అడ్డుకాలేదు. తెల్లవారుజామున పేపర్‌బాయ్‌గా పనిచేస్తూనే చదువును కొనసాగించారు. భవన నిర్మాణ పనులకు, క్యాటరింగ్ పనులకు వెళ్లినా పుస్తకాన్ని మాత్రం వదల్లేదు. ఉద్యమాల్లో పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నా వెనక్కి తగ్గలేదు. ఉద్యోగ అవకాశం వచ్చినా ప్రజా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పేదరికం నుంచి మొదలైన ఈ ప్రస్థానం.. నేడు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకునే స్థాయికి చేరాడు తుంగతుర్తికి చెందిన డా. పాల్వాయి నగేష్.




**చిన్నతనం నుంచే చదువులో మేటి**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన పాల్వాయి ఎల్లయ్య రమనర్సమ్మ ల కుమారుడైనపాల్వాయి నగేష్ చిన్నతనం నుంచే చదువులో ప్రతిభ కనబరిచారు. ఏడో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన అప్పటి జిల్లా కలెక్టర్ మనోహర ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

**ప్రతిభ కు అండగా విద్యాసంస్థలు:**

ఆయన ప్రతిభను గుర్తించిన తుంగతుర్తిలోని విద్యారణ్య పబ్లిక్ స్కూల్ యాజమాన్యం పదో తరగతి వరకు ఉచిత విద్య అందించింది. పదో తరగతిలోనూ మండల స్థాయిలో టాప్ ర్యాంకర్లలో నిలిచారు.నగేష్ ప్రతిభను గుర్తించిన సూర్యాపేటలోని భవిత జూనియర్ కాలేజీ యాజమాన్యం రెండేళ్లపాటు ఉచిత విద్యతో పాటు భోజన వసతి కల్పించింది. ఇంటర్ బైపీసీలో 85 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సమయంలో తండ్రి పాల్వాయి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో కుటుంబ భారం మొత్తం నగేష్‌పై పడింది. ఆర్థిక పరిస్థితులు మరింత దయనీయంగా మారాయి. ఎంసెట్‌లో మంచి ర్యాంకు వచ్చినా కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించే స్థోమత లేక కౌన్సెలింగ్ కేంద్రం నుంచే వెనుదిరగాల్సి వచ్చింది.

**పొద్దున్నే పేపర్లు.. పగలంతా పనులు**

చదువును కొనసాగించడంతో పాటు కుటుంబాన్ని నెట్టుకొచ్చేందుకు తెల్లవారుజామున పేపర్‌బాయ్‌గా పనిచేశారు. భవన నిర్మాణ రంగంలో మేస్త్రీ పనులు చేశారు. క్యాటరింగ్ పనులకు వెళ్లారు. కష్టాలు ఎన్ని ఎదురైనా చదువుపై మాత్రం రాజీపడలేదు.

**ఓయూలో అడుగు.. ఉద్యమంలో దూకుడు**

ఉన్నత చదువుల కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరి ఎంఏ సోషియాలజీ పూర్తి చేశారు. ఓయూలో అడుగుపెట్టిన నాటి నుంచే మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. మిలియన్ మార్చ్, సాగరహారం వంటి ఉద్యమాల్లో విద్యార్థులను సమీకరించారు. పోలీసుల లాఠీ దెబ్బలు, కేసులను ఎదుర్కొన్నారు.

**ఉద్యోగం కంటే ఉద్యమమే మిన్న**

2012లో ఎస్ఐ ఉద్యోగ నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసాడు. అయితే ఫిజికల్ ఈవెంట్స్‌కు ముందు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట విద్యార్థి సాయికుమార్ ఆత్మబలిదానం చేసుకున్నారు. అనంతరం జరిగిన ర్యాలీ ఉద్రిక్తతల్లో పోలీసుల దాడి లోనగేష్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో మరుసటి రోజు జరగాల్సిన ఫిజికల్ ఈవెంట్స్‌కు చివరి అవకాశం కావడం తో హాజరు కాలేక ఉద్యోగావకాశాన్ని కోల్పోయారు.ఆ సమయంలో 'ఉద్యోగం నా ఒక్క కుటుంబం కోసమే.. ఉద్యమం యావత్ తెలంగాణప్రజల కోసం' అనే భావనతో ప్రభుత్వ ఉద్యోగం కంటే ప్రజా పోరాటాలే ప్రాధాన్యం అని నమ్మి నాటి నుండి నేటి వరకు ఒక్క ఉద్యోగానికి అప్లైకేషన్ కూడా పెట్టలే.

**తెలంగాణ దళిత, బహుజన హక్కుల కోసం పోరాటం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన పోరాటం కొనసాగించారు. దళితులు, బహుజనులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలంటే విద్యే కీలకమని చెబుతూ వివిధ ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రవ్యాప్త పాదయాత్రలో కీలక పాత్ర పోషించారు.2017లో మాదిగ నవనిర్మాణ



సమితిని స్థాపించి పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. మందకృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ ఆయన విడుదల కోసం పాదయాత్ర చేపట్టారు.

**ఢిల్లీ నుంచి గల్లీ దాకా పోరాటం**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను రాష్ట్రానికే పరిమితం చేయకుండా ఢిల్లీ వరకు తీసుకెళ్లారు. దళిత పరిశోధక విద్యార్థులకు రావాల్సిన ఫెలోషిప్‌లను నిబంధనల పేరుతో నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. ఫెలోషిప్‌లను నిరాకరిస్తున్న ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ దళిత పరిశోధక విద్యార్థుల తరఫున గళమెత్తారు.అదే సమయంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని స్థానిక సమస్యలపైనా పోరాటం కొనసాగించారు. 'దగాపడ్డ తుంగతుర్తి బిడ్డ తిరుగు యాత్ర' పేరుతో నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. అంటే.. ఒకవైపు ఢిల్లీలో దళిత పరిశోధక విద్యార్థుల హక్కుల కోసం పోరాటం.. మరోవైపు సొంత ప్రాంతంలోని ప్రజా సమస్యలపై గల్లీ స్థాయిలో ఉద్యమం.. ఇలా 'ఢిల్లీ నుంచి గల్లీ దాకా' ఆయన పోరాటం సాగింది.అమరుడు మారోజు వీరన్న స్తూపాన్ని రోడ్డు విస్తరణ పేరుతో తొలగించే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ నగేష్ ఆమరణ నిరాహార దీక్షకు పిలుపు నివ్వడం తో ప్రభుత్వం దిగి వచ్చినది.ప్రజా సమస్యలపై గళమెత్తే క్రమంలో పలుమార్లు భౌతిక దాడులు, బెదిరింపులు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. Sc St BC minority la కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి బహుజన లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థిగా పోటీ చేశారు.

**ప్రజా పోరాటంతో పాటు పరిశోధన**

ప్రజా ఉద్యమాలతో పాటు విద్యను కూడా కొనసాగించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగంలో పీహెచ్‌డీలో చేరారు.'భారతదేశంలో రిజర్వేషన్ల వ్యవస్థ' అనే అంశంపై సుదీర్ఘంగా పరిశోధన చేసి పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది.

**నేడు 'డాక్టర్'గా కొత్త మైలురాయి**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సెప్టెంబరు 8న నిర్వహించిన స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్యఅతిథిగా పాల్గొనగ భారత్ బయోటిక్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఏం ఎల్ల గారి వైస్ చన్సులర్ కుమార్ మొలగరం చేతుల మీదుగా డా. పాల్వాయి నగేష్ అధికారికంగా పీహెచ్‌డీ పట్టాను అందించారు.కూలీ కుటుంబం నుంచి వచ్చిన ఓ యువకుడు.. పేపర్‌బాయ్‌గా పనిచేస్తూ చదువును కొనసాగించి.. పేదరికాన్ని జయించి.. ప్రజా ఉద్యమాల్లో పోరాడుతూ.. దళిత, బహుజన హక్కుల కోసం గళమెత్తుతూ.. ఢిల్లీ నుంచి గల్లీ దాకా సమస్యలపై పోరాడి.. చివరకు రిజర్వేషన్ల వ్యవస్థపై dr ram భీనవెని shepherd గారి పర్యవేక్షణ లోపరిశోధన చేసి డాక్టరేట్ సాధించడం విశేషం. కష్టాలు వచ్చినా లక్ష్యాన్ని వదలకుండా ముందుకు సాగితే విజయం సాధించవచ్చని నిరూపించిన డా. పాల్వాయి నగేష్ ప్రస్థానం.. పేద, మధ్యతరగతి యువతతో పాటు సామాజిక ఉద్యమాల్లో ఉన్న ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# వి.ఆర్. విద్యార్థి వంటి కవులు, రచయితలు కాళోజీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకోవాలి: మంత్రి జూపల్లి







- రవీంద్రభారతిలో ఘనంగా కాళోజీ జయంతి ఉత్సవాలు
- ఆర్. విద్యార్థికి కాళోజీ సాహిత్య పురస్కార ప్రదానం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

కాళోజీ నారాయణరావు ప్రజల గొంతుకగా, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా బుధవారం రవీంద్రభారతిలో నిర్వహించిన ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సైనిక కవిగా, ఖండాంతర కవిగా ప్రసిద్ధి చెందిన వి.ఆర్. విద్యార్థికి (వేలూరి రాములు) 2026 కాళోజీ నారాయణరావు సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు. వి.ఆర్. విద్యార్థిని మంత్రి జూపల్లి కృష్ణారావు హృదయపూర్వకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.కాళోజీ నారాయణరావు సాహిత్య వారసత్వాన్ని వి.ఆర్. విద్యార్థి వంటి వారు పుణికిపుచ్చుకుని ముందుకు తీసుకెళ్లాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ ప్రజల జీవితం, బాధ, ఆశ, ఆకాంక్ష, పోరాటం, ఆత్మగౌరవం కాళోజీ రచనల్లో స్పష్టంగా ప్రతిబింబించాయని పేర్కొన్నారు. కాళోజీ రచించిన 'నా గొడవ' కేవలం ఆయన వ్యక్తిగత గొడవ కాదని మంత్రి అన్నారు. సమాజంలోని అణగారిన, బాధిత, సామాన్య ప్రజల గొడవను తన గొడవగా కాళోజీ స్వీకరించారని చెప్పారు. ప్రజల సమస్యలను తన కలంతో వినిపించిన ప్రజాకవిగా కాళోజీ చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.

**తెలంగాణ యాస.. కాళోజీ శ్వాస**

తెలంగాణ భాష, యాసపై కాళోజీకి ఉన్న ప్రగాఢ విశ్వాసం ఆయన రచనల్లో స్పష్టంగా కనిపిస్తుందని మంత్రి అన్నారు. తెలంగాణ రచయితల వేదిక ప్రథమ మహాసభలో తెలంగాణ బతుకు, భాషపై కాళోజీ చేసిన అధ్యక్షోపన్యాసం తెలంగాణ ఆధునిక సాహిత్య చరిత్రలో సువర్ణ అధ్యాయమని పేర్కొన్నారు. ప్రజలు మాట్లాడే భాషలోనే రచనలు చేయాలని కాళోజీ బలంగా విశ్వసించారని చెప్పారు. 'అవతలి వారికి అర్థమవుతుందా?' అని ముందే ఆలోచించడం ద్వారా మనల్ని మనమే తక్కువ చేసుకోవద్దని, ఈ బానిస భావన పోవాలని కాళోజీ చెప్పిన మాటలు తెలంగాణ భాషపై ఆయనకున్న ఆత్మవిశ్వాసానికి నిదర్శనమన్నారు.

**పలుకుబడుల భాషకు పెద్దపీట**


కాళోజీ దృష్టిలో భాషకు రెండు తీర్లు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఒకటి బడిపలుకుల భాష, మరొకటి పలుకుబడుల భాష అని వివరించారు. పుస్తకాల్లో, పండితుల రచనల్లో కనిపించే భాష కంటే ప్రజల నాలుకలపై సహజంగా నడయాడే పలుకుబడుల భాషలోనే నిజమైన జీవన వాస్తవికత ఉంటుందని కాళోజీ విశ్వసించారని చెప్పారు.తన పోరాటాలన్నింటికీ కాళోజీ కవిత్వాన్ని మాధ్యమంగా ఎంచుకున్నారని, చెప్పదలుచుకున్న విషయాన్ని సూటిగా, సరళంగా ప్రజల భాషలోనే చెప్పేవారని మంత్రి పేర్కొన్నారు. అందుకే ఆయన రచనలు సామాన్య ప్రజలకు మరింత చేరువయ్యాయని అన్నారు.తెలంగాణ యాసను, భాషను, ప్రజల పలుకుబడిని కాళోజీ సాహిత్యంలో గౌరవప్రదంగా నిలబెట్టారని జూపల్లి అన్నారు. ప్రజలు మాట్లాడే భాషే ప్రజల హృదయ భాష అని తన రచనల ద్వారా నిరూపించారని పేర్కొన్నారు. తెలంగాణ మాండలికాన్ని తక్కువగా చూసే ధోరణులకు తన కలంతో సమాధానం చెప్పి, తెలంగాణ యాస పట్ల తనకున్న ప్రగాఢ విశ్వాసాన్ని చాటుకున్నారని వెల్లడించారు. భాష కేవలం సంభాషణకు ఉపయోగించే సాధనం మాత్రమే కాదని, ఒక జాతి చరిత్ర, సంస్కృతి, జీవన విధానం, ఆత్మగౌరవానికి ప్రతిబింబమని మంత్రి పేర్కొన్నారు. కాళోజీ అందించిన స్ఫూర్తిని కొనసాగించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

## కాళోజీ జయంతి - తెలంగాణ భాషా దినోత్సవం శుభాకాంక్షలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**



తెలంగాణ భాష, యాస, సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిన ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు సేవలను చిరస్మరణీయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి సేవలు మనమంతా స్మరించుకోవాలన్నారు. ప్రజల గొంతుకగా నిలిచిన కాళోజీ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ప్రజా ప్రభుత్వం సారథ్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ భాషకు కాళోజీ చేసిన సేవలు శ్లాఘనీయమని... ఆయన స్ఫూర్తితో తెలంగాణ భాష, సాహిత్యానికి మరింత ప్రోత్సాహం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వం స్పష్టం చేశారు.



## ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసమే యాప్

**నిజమైన రైతులకే సబ్సిడీ ఎరువులు అందేలా యాప్..**

గతంలో ఆధార్ ఆధారంగా ఎరువుల పంపిణీ జరిగేదని మంత్రి తెలిపారు. అయితే సబ్సిడీపై లభించే ఎరువులు భూమిని వాస్తవంగా సాగు చేస్తున్న రైతులకే అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. ఎరువుల అక్రమ తరలింపు, బ్లాక్‌మార్కెటింగ్, అవసరానికి మించి నిల్వ చేసుకోవడం వంటి సమస్యలను అరికట్టడంతో పాటు, రైతులకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చేయడమే యాప్ తీసుకురావడానికి ప్రధాన ఉద్దేశమని వివరించారు.పారదర్శకంగా, అవసరమైన మేరకు సబ్సిడీ యూరియా నిజమైన రైతులకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రబీ 2025-26లో 'యూరియా బుకింగ్ యాప్'ను ప్రవేశపెట్టిందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 04.06.2026న ప్రవేశపెట్టిన FFS యాప్‌ను తెలంగాణలో సెప్టెంబర్ 2, 2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో అమలు చేసిన యూరియా యాప్ స్థానంలో ప్రస్తుతం FFS యాప్ ద్వారా అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

**యాప్‌లో వచ్చిన సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నాం..**

కొత్త యాప్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సమయంలో అక్కడక్కడా కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తిన విషయం వాస్తవమేనని మంత్రి అన్నారు. అయితే అవి వ్యవస్థలో శాశ్వతమైన లోపాలు కావని, సాంకేతిక కారణాలతో ఏర్పడిన సమస్యలని తెలిపారు.భారత ప్రభుత్వం నియమించిన సాంకేతిక బృందం , మా అధికారులు యాప్ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోందన్నారు. రాబోయే పంట కాలాల్లో రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందించేందుకు వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని తెలిపారు.

**స్మార్ట్‌ఫోన్ లేని రైతులకూ బుకింగ్ సౌకర్యం...**

స్మార్ట్‌ఫోన్లు లేని రైతులు కూడా ఎరువుల బుకింగ్ చేసుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్ల (CSCs) ద్వారా రైతులు ఎరువులు బుక్ చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల డీలర్లు, రిటైల్ ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద ఉన్న వాలంటీర్ల సహకారంతో రైతులకు బుకింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. రైతు గుర్తింపు, OTP వెరిఫికేషన్‌కు లోబడి ఈ సహాయం అందిస్తారని చెప్పారు.FFS యాప్ ద్వారా రైతులు సులభంగా ఎరువులు బుక్ చేసుకునేలా 'మీ-సేవ' బుకింగ్‌లను కూడా అనుసంధానం చేస్తున్నామని మంత్రి తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు లేదా స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తెస్తోందన్నారు.

**డిజిటల్, భౌతిక స్టాక్‌ల మధ్య తాత్కాలిక వ్యత్యాసాలు...**

గిడ్డంగుల నుంచి రిటైల్ విక్రయ కేంద్రాలకు ఎరువులను తరలించడానికి పట్టే సమయం, రసీదుల లెక్కింపు, స్టాక్ బదిలీ నమోదులు, e-POS సింక్రొనైజేషన్, నెట్‌వర్క్ కనెక్టివిటీ వంటి కారణాలతో కొన్ని సందర్భాల్లో డిజిటల్ స్టాక్, భౌతిక స్టాక్ మధ్య తాత్కాలిక వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని మంత్రి వివరించారు.ఈ సమస్యలను అధిగమించేందుకు జిల్లాల వారీగా స్టాక్ తనిఖీలు నిర్వహించాలని, డిజిటల్ రికార్డులు మరియు భౌతిక నిల్వలను క్రమం తప్పకుండా సరిపోల్చాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.

**గరిష్ట లోడ్‌ను తట్టుకునేలా సర్వర్ సామర్థ్యం పెంపు...**

రాబోయే పంట కాలాల్లో రైతుల సంఖ్య పెరిగినా, ఒకేసారి పెద్ద సంఖ్యలో రైతులు యాప్‌ను వినియోగించినా ఎలాంటి సాంకేతిక అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. FFS యాప్ సాంకేతిక బృందం ఎప్పటికప్పుడు లోడ్ టెస్టింగ్ నిర్వహిస్తోందని, అవసరానికి అనుగుణంగా సర్వర్ సామర్థ్యాన్ని ఆటోమేటిక్‌గా పెంచుకునే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు. గరిష్ట వినియోగ సమయంలో కూడా రైతులకు సేవలు అందేలా సాంకేతిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

**యాప్‌ను రద్దు చేయాలని సభ్యుల విజ్ఞప్తి..**

అనంతరం పలువురు సభ్యులు యూరియా రైతులకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. కౌలు రైతులు యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు, సాంకేతిక ఇబ్బందుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో యాప్‌ను రద్దు చేయాలని వారు కోరారు.

**యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయం: మంత్రి తుమ్మల...**

దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టడం, నిజమైన రైతులకు సబ్సిడీ ఎరువులు అందించడం కోసం తీసుకొచ్చిన ఈ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.యాప్ ద్వారా ఇప్పటికే 50 లక్షలకు పైగా రైతులు ఎరువులు కొనుగోలు చేశారని మంత్రి వెల్లడించారు. ఇంత పెద్ద సంఖ్యలో రైతులు ఈ వ్యవస్థను వినియోగిస్తున్న నేపథ్యం లో, ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించి వ్యవస్థను మరింత మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.యూరియా పంపిణీలో పారదర్శకత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌ను ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని సబ్సిడీ ఎరువులను యాప్ ద్వారా విక్రయించే విధంగా ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (FFS) విధానాన్ని తీసుకొచ్చిందని మంత్రి తుమ్మల తెలిపారు.రాష్ట్రంలో మొదట యూరియా పంపిణీ కోసం ప్రారంభించిన విధానాన్ని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విస్తరించి అన్ని సబ్సిడీ ఎరువులకు వర్తింపజేస్తోంద న్నారు. రాష్ట్ర యాప్ స్థానంలో కేంద్రం రూపొం దించిన FFS యాప్‌ను గత వారమే రాష్ట్రవ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేశామని తెలిపారు.

**.యూరియాపై రైతుల ఆధారపడే పరిస్థితికి కేంద్ర విధానాలే కారణం...**

రైతులు యూరియాపై ఎక్కువగా ఆధారపడటానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ ఎరువుల ధరల విధానమేనని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. యూరియాకు కేంద్ర ప్రభుత్వం అధిక సబ్సిడీ ఇస్తుండగా, ఇతర కాంప్లెక్స్ ఎరువుల ధరలు రూ.2,000కు మించి ఉండటంతో రైతులు భూమి ఆరోగ్యాన్ని కాపాడే సమతుల్య ఎరువుల కంటే తక్కువ ధరకు లభించే యూరియా వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడే కాంప్లెక్స్ ఎరువులను సమతుల్యంగా వినియోగించే పరిస్థితి రావాలంటే ఎరువుల ధరలను కేంద్ర ప్రభుత్వం రేషనలైజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎరువుల ధరలను రేషనలైజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అనేకసార్లు కోరినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని మంత్రి తెలిపారు.

**రాష్ట్రంలో యూరియా తగినంతగా ఉంది...**

తెలంగాణలో ప్రస్తుతం యూరియా కొరత లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా పశ్చిమాసియాలో ఏర్పడిన యుద్ధ పరిస్థితుల కారణంగా యూరియా దిగుమతుల్లో కొన్ని అంతరాయాలు ఏర్పడి, అనుకున్న సమయానికి దేశానికి యూరియా చేరుకోని పరిస్థితులు గత సంవత్సరం, ఈ సంవత్సరం ఎదురయ్యాయని తెలిపారు.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తూ, రాష్ట్రానికి అవసరమైన యూరియాను తెప్పిస్తుందని అన్నారు. ఏ నెలకు ఆ నెలలోని వ్యవసాయ అవసరాలు, సాగు విస్తీర్ణం, పంటల పరిస్థితి, రైతుల డిమాండ్‌కు అనుగుణంగా ఎరువుల సరఫరా జరుగుతుందని చెప్పారు.గతంలో రాష్ట్రంలో 16 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ఎరువుల నిల్వలు ఉండేవని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నిల్వలను 22 నుంచి 23 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచి, కేంద్రం నుంచి ఎరువులను సమర్థవంతంగా తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు.

**డీలర్లు, సొసైటీల వద్ద ధరల్లో వ్యత్యాసాన్ని తొలగించాం...**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 వేల ఎరువుల విక్రయ అవుట్‌లెట్లు ఉన్నాయని మంత్రి తెలిపారు. వీటిలో కేవలం 900 వరకు మాత్రమే సొసైటీలు ఉన్నాయని వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో రవాణా, కమ్యూనికేషన్ సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడ్డాయని, గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడైనా రైతులు ఒకే రేటుకు యూరియాను కొనుగోలు చేసుకునే విధంగా నియంత్రించామని మంత్రి స్పష్టం చేశారు. కౌలు రైతులకు కూడా ఎరువుల బుకింగ్ లో ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రొద్దుటూరులో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

- 50 మందికి పైగా ఎస్సీ రైతులతో కలిసి తహసీల్దార్‌కు ట్రెసా వినతి

**శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 9 :**
శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరు గ్రామంలోని సర్వే నంబర్లు 240, 241, 249లో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న అక్రమ నిర్మాణాలు, ఫెన్సింగ్, అభివృద్ధి పనులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ సఫరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు 50 మందికి పైగా షెడ్యూల్డ్ కులాల రైతులతో కలిసి శంకర్‌పల్లి మండల తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.సుమారు 24 ఎకరాల 39 గుంటల వ్యవసాయ భూములు తమ పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న భూములని, కొందరు వ్యక్తులు తమను మోసం చేసి భూములపై అక్రమంగా ఆధిపత్యం సాధించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి నిర్మాణాలు చేపడుతున్నారని రైతులు ఆరోపించారు. తమ జీవనాధారమైన భూములను కాపాడి, తిరిగి తమ ఆధీనంలోకి అప్పగించాలని వారు కోరారు.ప్రొద్దుటూరు గ్రామం ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల క్యాచ్‌మెంట్ పరిధిలోని ప్రాంతమని, 111 జీ ఓ నిబంధనలకు అనుగుణంగా భూముల వినియోగం, నిర్మాణాలు, లేఅవుట్లు ఉండాల్సి ఉందని ట్రెసా పేర్కొంది. వ్యవసాయ భూములను అనధికారిక లేఅవుట్లు, నిర్మాణాలు, ఇతర అభివృద్ధి కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లయితే వాటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరింది.ఈ వ్యవహారంపై జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ వద్ద కూడా ఫిర్యాదు పెండింగ్‌లో ఉందని, సంబంధిత కేసు లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు పారా వారీగా నివేదిక సమర్పించాలని కమిషన్ ఆదేశించినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.



### తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి

సర్వే నంబర్లు 240, 241, 249లో తక్షణమే రెవెన్యూ, సర్వే, అవసరమైతే ప్రణాళికా విభాగాల అధికారులతో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించి పంచనామా తయారు చేయాలని రైతులు కోరారు. అనుమతులు లేకుండా కొనసాగుతున్న నిర్మాణాలు ఉంటే స్టాప్ వర్క్ నోటీసులు జారీ చేసి, చట్టపరమైన ప్రక్రియ అనంతరం అక్రమ నిర్మాణాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్స్, పహాణీలు, కన్వర్షన్ అనుమతులు, లేఅవుట్, భవన నిర్మాణ అనుమతులు, విక్రయ పత్రాలను పరిశీలించాలని కోరారు. అసలు ఎస్సీ సాగుదారుల హక్కులు, భూముల స్వాధీనంపై సమగ్ర విచారణ జరిపి తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ వ్యవహారంపై తీసుకున్న చర్యల నివేదికను జిల్లా కలెక్టర్, జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్‌కు పంపడంతో పాటు తమకు అందించాలని ట్రెసా అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్‌రావు కోరారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ క్యాచ్‌మెంట్ రక్షణతో పాటు ఎస్సీ రైతులకు న్యాయం జరిగేలా అధికారులు అత్యవసరంగా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





# కొండకల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా ప్రజాకవి కాలోజీ జయంతి ఉత్సవాలు

- తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**శంకర్పల్లి, వెలుతురు సెప్టెంబర్ 9 :**
శంకర్పల్లి మండలం కొండకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాలోజి నారాయణరావు జయంతి ఉత్సవాలను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అత్యంత ఘనంగా నిర్వహించారు. కాలోజీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'తెలంగాణ భాషా దినోత్సవాన్ని' పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయులు మరియు స్థానిక విద్యా కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత కాలోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, దీప ప్రజ్వలనం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, తెలంగాణ సమాజానికి, భాషకు కాలోజీ చేసిన సేవలను కొనియాడారు. "అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకలించు ఆంధ్రుడా చావవెందుకురా" అంటూ పరభాషా వ్యామోహాన్ని నిరసించి, మాతృభాష ప్రాధాన్యతను చాటిన మహనీయుడు కాలోజీ అని విద్యార్థులకు వివరించారు. ఆయన కవిత్వం సమాజంలోని అన్యాయాలను ఎండగట్టిందని, ప్రజా పక్షం వహించి అక్షరాలనే ఆయుధాలుగా మార్చిన ప్రజాకవి అని పేర్కొన్నారు. విద్యార్థులంతా కాలోజీ జీవితాన్ని ఆదర్శంగా



తీసుకుని, మాతృభాషను గౌరవిస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తెలంగాణ యాసకు, భాషకు కాలోజీ తెచ్చిన గుర్తింపును వివరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, తెలంగాణ సమాజానికి, భాషకు కాలోజీ చేసిన సేవలను కొనియాడారు.

సరళమైన భాషలో సామాన్యుడికి సైతం అర్థమయ్యేలా కవిత్వం రాసిన ప్రజా కవి ఆయనేనని కొనియాడారు. ఈ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు కాలోజీ జీవిత చరిత్రపై వ్యాస రచన, వక్తృత్వ మరియు గేయాలాపన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు కాలోజీ రాసిన ప్రసిద్ధ కవితలను భావయుక్తంగా ఆలపించి అలరించా రు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులను అందజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సింగపూర్ వార్డులో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 9 :**

మున్సిపల్ పరిధిలోని సింగపూర్ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. వార్డు పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కౌన్సిలర్ గణేష్, ఆనంద్ రావు మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గణేష్, ఆనంద్ రావులు మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ఈ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ విధానం ద్వారా రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత పెరుగుతుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వార్డు పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాపిరెడ్డినగర్‌లో భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు..

**కూకట్ పల్లి సెప్టెంబర్ 9 వెలుతురు :**



శ్రావణ మాసం పురస్కరించుకుని పాపిరెడ్డినగర్‌లోని శ్రీ వీరాంజనే య శివాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఆలయ మండపంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. వేద పండితులు పరమకుష వేంకట చార్యులు, గంగాధర్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల మధ్య వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థిం చారు.సామూహికంగా నిర్వహించిన వ్రతాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి, ప్రభాకర్, పి. శంకరరెడ్డి, లక్ష్మణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# సుమిత్రనగర్‌లో గురు రాఘవేంద్ర ఉడిపి హోటల్ ప్రారంభం

- ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలి: మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

**కూకట్ పల్లి సెప్టెంబర్ 9 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్ సుమిత్రనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గురు రాఘవేంద్ర ఉడిపి హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్‌రావుతో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొని హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ గురు రాఘవేంద్ర ఉడిపి హోటల్ మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందించడం



వ్యాపార సంస్థల బాధ్యత అని పేర్కొన్నారు. స్థానికంగా నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటవడం ద్వారా పలువురికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తూ, ప్రజల ఆదరణ పొందాలని హోటల్ నిర్వాహకులకు సూచించారు. గురు రాఘవేంద్ర ఉడిపి హోటల్ విజయవంతంగా కొనసాగి ప్రజల మన్ననలు పొందాలని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇబ్రాహీంపట్నం ఎమ్మెల్యే ప్రియతమ మల్ రెడ్డి రంగారెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదు

- మంచి రెడ్డి కిషన్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలి
- కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లాఅధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 09:**

ఇబ్రాహీంపట్నం నియోజకవర్గంమండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతిని ధి బైరిక రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రియతమా ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ఎన్నడూ లేని విధంగా ఒక పక్కన వేలకోట్లతో నియోజకవర్గాని అభివృద్ధి చేస్తూ మరోపక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అన్నిఒక్కొకటిగా అమలు చేస్తూప్రజల మన్న నలు పొందడం చూసి ఓర్వలేని మాజీ ఎమ్మెల్యేమంచిరెడ్డి కిషన్ రెడ్డి ఓడి పోయి3ఏండ్లు అయి న గాని ఇంకా మొద్దునిద్ర వీడినట్టు లేదు అధికారం లో ఉన్నప్పుడు ఆదమరచి నిద్రపోయి నియోజకవర్గము అభివృద్ధిని కుంటు నపడేసి ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా ఆరోజు చేయని వాడు ఈరోజు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేసే అభివృద్ధి అంతాతన హాయములో చేసినట్టు ఇంకాకలలు కంటూ ఎమ్మె ల్యే మల్ రెడ్డి రంగారెడ్డిపైన నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల ను తప్పుతో వ పట్టించే విధంగా మాట్లాడి రాజకీ య పబ్బం గడుపుకోవడం హాస్యాస్పదంఅని అన్నారు మీకు దమ్ము ధైర్యం ఉంటే గత ప్రభుత్వములో మీరు చేసిన అభివృద్ధి పైన ఈ మూడే ళ్లలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేసిన అభివృద్ధి పైన చర్చకు రావాలి అని



డీసీసీ పట్టించే విధంగా మాట్లాడి రాజకీ య పబ్బం గడుపుకోవడం హాస్యాస్పదంఅని అన్నారు మీకు దమ్ము ధైర్యంఅధికార ప్రతినిధి బైరీక రమాకాంత్ రెడ్డి అన్నారు ఎప్పటి కైనా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి త నయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఇబ్రహీం ప ట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి గారి పై విమర్శలు చేయడం మాను కో వాలి అని అన్నారు లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు ఊరు కునే ప్రసక్తే లేదు అని హెచ్చరించారు.

# సెక్యూరిటీ కార్మికులకి రావలసిన వేత్తనం ఇప్పించిన

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి సెప్టెంబర్ 09:**
బొల్లారం ఇండస్ట్రీ ఏరియాలో సెక్యూరిటీ కాంట్రాక్టర్ టీఎం మిశ్రా అనే సెక్యూరిటీ కాంట్రాక్టర్ గత 2022లో ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ కు రావాల్సిన 50000/– రూపాయలు సెక్యూరిటీ గార్డ్స్ కు ఇవ్వాల్సి ఉండగా అవి కంపెనీ సెక్యూరిటీ కాంట్రాక్టర్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అవి ఇవ్వకపోవడంతో గత కొన్ని రోజుల నుంచి కంపెనీ లో సెక్యూరిటీ గార్డ్స్ గా పనిచేస్తున్న ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ మానేయడం జరిగింది. ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ కు మొత్తం రావలసిన గత సంవత్సరం 2022, లో సెక్యూరిటీ గార్డ్స్ ముగ్గురీ కి కలిపి మొత్తం 50వేల/– రూపాయలు రావాల్సి ఉండగా సెక్యూరిటీ గార్డ్స్ కి వేత్తనం ఇవ్వకుండా సెక్యూరిటీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవారూ సెక్యూరిటీ కార్మికులకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే




మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్స్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన బొల్లారం ఇండస్ట్రీ లోకి వచ్చి కంపెనీతో మాట్లాడి ఆ ముగ్గురు డబ్బులు సెక్యూరిటీ కాంట్రాక్టర్ కు ముగ్గురు గార్డ్స్ 50వేల రూపాయలు రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన వేత్తనం మొత్తం సెక్యూరిటీ కాంట్రాక్టర్ కి ఇప్పించడం జరిగింది. సెక్యూరిటీ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంతోష్ గౌడ్, కిరణ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఏకైక క్రిస్టియన్ జేఏసీ

- తెలంగాణ క్రిస్టియన్ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్..

**బషీర్ బాగ్ వెలుతురు 9 సెప్టెంబర్ :**
తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కొరకై ఉద్రెత్తన ఉద్యమం కొనసాగిస్తున్న సమయంలో క్రిస్టియన్స్ పక్షాన నిలిచి తెలంగాణ క్రిస్టియన్ జేఏసీగా ఏర్పాటు చేయబడి ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ తో ఉద్యమం కొనసాగింపబడ్డది.జేఏసీ నేతలు.. కోదండరాం శ్రీనివాస్ గౌడ్ గారు దేవి వరప్రసాద్ అద్దంకి దయాకర్ మల్లెపల్లి లక్ష్మయ్య స్వామి గౌడ్ గారు. అందరితో కలిసి తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొని



ఉమ్మడి పది జిల్లాలలో అనేకమైన బహిరంగ సభలు ధూంధాంలు, ధర్నాలు రాస్తారోకోలు, కార్యక్రమం చేపట్టి రాష్ట్ర సాధనలో ఒక కీలక పాత్ర పోషించింది సర్వం కోల్పోయి రాష్ట్ర ఏర్పడే వరకు జేఏసీ అనుబంధంగా పనిచేసింది తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ అలాంటి ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ కి బదులు ఇప్పుడు వేరొకరు తెలంగాణ క్రిస్టియన్ JAC అనే పేరు తో ముందుకు వస్తున్నారు. ఇది మీరు గమనించాలని కోరుతూ ఈ రాష్ట్రంలో తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ ఒకటే. దానికి రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్.. రాష్ట్ర కన్వీనర్ దాసరి శ్యామ్ రావు రాష్ట్ర కోఆర్డినేటర్ గా బిషప్ భాస్కర్ గారు రాష్ట్ర కార్యవర్గం సారయ్య రత్న రాజ్ ప్రసాద్ జాన్. బి ఎ పాల్ జోసెఫ్ అనేకులు కలిసి ఉద్యమంలో పాల్గొన్నారు..

# వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి..బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి

**కూకట్ పల్లి సెప్టెంబర్ 9 వెలుతురు:**

వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి, కూకట్‌పల్లి సీఐ డి. స్వామిగౌడ్ సూచించారు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులతో కలిసి ఎన్ఆర్‌సీ గార్డెన్స్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి నరేష్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవడంతో పాటు విద్యుత్ శాఖ నుంచి అవసరమైన అనుమతులు పొందాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. కూకట్‌పల్లి సీఐ డి. స్వామిగౌడ్ మాట్లాడుతూ మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా కూడా పోలీసు శాఖ సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ సహకరించాలని కోరారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు సూచించిన నిబంధనల ప్రకారమే వినాయక మండపాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డీజేలకు దూరంగా ఉంటామని, మైకులు, కలర్ లైట్లు, బ్యాండ్ మేళాలతో శాంతియుతంగా ఊరేగింపు నిర్వహించి వినాయక నిమజ్జన



కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, తుకారం, పోలీసు అధికారులు, వినాయక మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, యువజన కమిటీ సభ్యులు నందు, రోహిత్, రిత్విక్, నాని, జశ్వంత్, అఖిల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సెక్కి వెళ్లిన విద్యార్థి అదృశ్యం

- రావులపల్లి కలాన్‌లో ఆందోళన

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 9 :**
స్కూల్ విద్యార్థి అదృష్టమైన ఘటన శంకరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని రావులపల్లి కలాన్ గ్రామానికి చెందిన మల్లికార్జున్ (16) అనే విద్యార్థి మంగళవారం అదృ శ్యమయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లికార్జున్ ఏపీ మోడల్ స్కూల్‌లో చదువుతున్నాడు. నిన్న ఉదయం ఎప్పటిలాగే గ్రామంలో స్కూ ల్ బస్సు ఎక్కి పాఠశాల వద్దకు చేరుకున్నాడు. బస్సు దిగిన తర్వాత అతను పాఠశాల లోపలికి వెళ్లకుండా అక్కడి నుండి ఎటో



వెళ్లిపోయాడు. సాయంత్రం అయినా విద్యార్థి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పాఠశాల వద్దకు వెళ్లి విచా రించారు. నిన్న స్కూల్ బస్సు దిగిన మల్లికా ర్జున్ ఆ తర్వాత కనిపించలేదని తెలియడంతో కుటుం బ సభ్య లు, గ్రామస్థులు పరిసర ప్రాంతాల్లో , బంధువుల ఇళ్ల లో విస్తృతంగా గాలించారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# కోర్టు నూతన భవన నిర్మాణానికి రూ. 39.60 కోట్లు మంజూరు

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 09:**

చౌటుప్పల్‌లో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ. 39.60 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు విడుదల అయ్యాయని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరు పరమేష్ తెలిపారు. ఈ మేరకు స్థానిక కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.లక్కారం పరిధిలోని మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 50లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో అధునాతన హంగులతో నూతన కోర్టు భవనాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. భవన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ రాబోయే రెండు నెలల్లోగా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక ప్రాంతమైన చౌటుప్పల్ ప్రజల న్యాయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో ఇక్కడ ఇండస్ట్రియల్ కోర్టుతో పాటు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తామని పరమేష్ పేర్కొన్నారు.ఈ అనుమతుల సాధనలో సహకరించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అడిషనల్ కోర్టు భవన సాధనకు కృషి చేసిన బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకట చలపతిలను ఈ సందర్భంగా అభినందించారు.భవన నిర్మాణ అనుమతులు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జూనియర్ ఇన్‌చార్జి సివిల్ జడ్జి శిరీష, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పరస్పరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. నిరంతరం శ్రమించి అనుమతులు సాధించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పరమేష్‌ను న్యాయవాదులు ప్రత్యేకంగా అభినందించారు.



ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పిట్టల భిక్షం, జాయింట్ సెక్రటరీ మక్కాల నరసింహా, కోశాధికారి స్వాతి, లైబ్రరీ సెక్రెటరీ నర్రి స్వామి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, రాపోలు వేణు, చామట్ల జంగయ్య, జిల్లా రమేష్, దేశబోయిన శ్రీశైలం, మహమ్మద్ ఖయ్యూం, కిరణ్, నకిరేకంటి జ్యోతి, పిట్టల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

● **విగ్రహాలను ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ఎస్సై నాగరాజు**

**నూతనకల్ సెప్టెంబర్ 9 (వెలుతురు ):**

మండల వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, సర్పంచ్‌లు ఉప సర్పంచ్ లతో గణేష్ ఉత్సవ సమన్వయ సమావేశం నూతనకల్ మండల కేంద్రంలో బుధవారం పోలీసులు నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులు జారీ చేసిన సూచనలను సంబంధిత అందరికీ వివరించాము ముఖ్యంగా గణేష్ విగ్రహాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఊరేగింపు రూట్ మ్యాప్‌ల తయారీ సమర్పణ, ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ఎస్సై సూచనలు ఇచ్చారు గణేష్ ఉత్సవ ఊరేగింపుల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. నిర్దేశించిన సౌండ్ పరిమితులు ఇతర నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు .గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా,సురక్షితంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు అందరూ పూర్తి సహకారం అందించాలని వారు



సూచించారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

**మునుగోడు, సెప్టెంబర్ 9 (వెలుతురు ):**

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ కోరారు. బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పి.ఆర్.సి మంజూరు చేయడంతోపాటు సిపిఎస్ ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయులు చేపడుతున్న ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని సత్వర చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి



చేశారు.ఆయన వెంట శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

# ఘనంగా ప్రజ కవి కాళోజి జయంతి వేడుకలు

**నూతనకల్ సెప్టెంబర్ 9 (వెలుతురు ):**

మండల పరిషత్ కార్యాలయంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సునీత మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు జయంతిని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా అధికారికంగా జరుపుతున్నారు. కవులను కళాకారులను ప్రోత్సహించి తెలంగాణ యాస భాష ను కాపాడుకోవాలని ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాషను ప్రోత్సహించే



విధంగా కాళోజి గారి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవ కార్యక్రమం

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 09:**

ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవమును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ కాళోజీ ఒక ధిక్కారస్వరమని, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఉండి పీడిత జనుల పక్షాన నిలబడి పోరాటం చేసిన మహనీయుడని, వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఉత్తమ ఉపాధ్యాయులు, రచయిత కుక్కడపు రమేశ్ మాట్లాడుతూ బడిపలుకుల భాష కాకుండా పలుకుబడుల భాష కావాలని, ప్రజలు మాట్లాడే భాషలోనే రచనలు చేయాలని కోరుతూ ఉద్యమించడమే కాకుండా తెలుగు నేలపై జరిగిన అనేక ఉద్యమాలతో సంబంధం కలిగిన వ్యక్తి కాళోజీయని అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ కాళోజీ ప్రజల గొడవను తన గొడవగా భావించి రచనలు చేసిన మహాకవియని, తెలుగు భాష కోసం, తెలంగాణ ప్రజల అస్తిత్వం కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమానికి మరొక అతిథిగా విచ్చేసిన బాలమేధావి చింతకింది వరుణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను



సాధించాలంటే మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని టీవీ మొబైల్ లాంటి సామాజిక మాధ్యమాల జోలికి వెళ్లకుండా పుస్తకాలను బాగా చదివినప్పుడే మంచి విషయ పరిజ్ఞానం అలవడుతుందని తెలియజేశారు. తెలుగు, ఆంగ్లం భాషలే కాకుండా ఏ సబ్జెక్ట్ నైనా ఎలా నేర్చుకోవాలి. అనే విషయాలను వరుణ్ కూలంకషంగా తెలియజేసిన విధానం సభికులను ఆశ్చర్యపరిచింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్. రత్నమంజుల, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. కిషన్, ఐ క్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. లక్ష్మీ నీలిమ, పరిపాలనాధికారి జి కరుణాకర్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల నిర్బంధం సరికాదు

**మునుగోడు, సెప్టెంబర్ 9 (వెలుతురు):**

తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్న ఆశా కార్యకర్తలను నిర్బంధించడం సరికాదని సీఐటీయూ మండల కన్వీనర్ వరుకుప్పల ముత్యాలు అన్నారు. ఆశా కార్యకర్తలపై ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళన చేస్తున్న వారిని నిర్బంధించడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని పేర్కొన్నారు.



ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగమ్మ, కమల, జ్యోతి, ఇందిరమ్మ, లక్ష్మి, ధనలక్ష్మి, కవిత, పుష్ప, మమత, సునీత, గంగ, సైదమ్మ, సుజాత,రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రపాలనగరం గ్రామంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 09:**

మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల బాలికలకు మరియు బాలురకు ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ సెలక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రపాలనగరం పాఠశాల యందు విజయవంతంగా జరిగినవి. ఈ క్రీడల సెలక్షన్స్ ప్రారంభోత్సవానికి ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మరియు మండల విద్యాధికారి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గర్దాస విక్రమ్ క్రీడాకారులను ఉద్దేశించి జిల్లాస్థాయిలో రామన్నపేట మండలం ను ప్రథమ స్థానంలో బహుమతి సాధించాలని అలాగే రాష్ట్రస్థాయి కూడా సెలెక్ట్ కావాలని కోరినారు. అదే విధంగా సర్పంచ్ గర్దాస్ విక్రమ్ వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి క్రీడాకారులకు రెండు రోజులు మంచి భోజనం పెట్టించడం జరిగింది. మండల స్కూల్



గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గర్దాను విక్రమ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రపాలనగరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శేఖర్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మండది శ్రీధర్ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు పెద్ద బోయిన మణి, సరోజ, రేణుక, కొంద సాయి, చందు, కల్పన పాల్గొన్నారు.

# జాతీయ రహదారి–65పై ప్రత్యేక ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

● **కల్తీ/అననుకూల ఆహారం ధ్వంసం..**

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 09:**



ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కమిషనర్, TG SAFE ఆదేశాల మేరకు నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జాతీయ రహదారి–65 వెంబడి ధాబాలు, హోటళ్లు, రెస్టారెంట్లపై బుధవారం ప్రత్యేక ఆహార పరిరక్షణ తనిఖీలు నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి జ్యోతిర్మయి పర్యవేక్షణలో, జిల్లా డిజిగ్నేటెడ్ ఆఫీసర్ పి. స్వాతి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్. శివ శంకర్ రెడ్డి తనిఖీలు చేపట్టారు. చౌటుప్పల్ మండలం తుఫ్రాన్‌పేట్ లోని చాచా ఫ్యామిలీ ధాబాలో తనిఖీల సందర్భంగా నిబంధనల ఉల్లంఘనలు తీవ్రంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రిఫ్రిజిరేటర్‌లో గడువు ముగిసిన వినియోగ తేదీతో కుళ్లిన మాంసాన్ని నిల్వ చేయడం, సరైన ఉష్ణోగ్రత నియంత్రణ లేకపోవడం, రిఫ్రిజిరేటర్లలో ఫంగస్, దుమ్ము, మురికి పేరుకుపోవడం, సింథటిక్ ఫుడ్ కలర్స్ వినియోగం, ఆహార పదార్థాలను నేలపై నేరుగా నిల్వ చేయడం, ఆహార నిర్వహణ సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వంటి లోపాలు బయటపడ్డాయి. దీంతో ధాబాను సీజ్ చేసి, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌ను సస్పెండ్ చేశారు. ఇంప్రూవ్‌మెంట్ నోటీసు జారీ చేసి,శాంపిళ్లను పరీక్ష నిమిత్తం సేకరించారు. 62వేల రూపాయల విలువగల



83 కిలోల కుళ్లిన మాంసం, ఇతర అననుకూల ఆహార పదార్థాలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. మాల్యాపూర్‌లోని సంగం హోటల్‌లో కూడా పలు ఉల్లంఘనలు గుర్తించారు. ఫంగస్ సోకిన కూరగాయలు, సరైన ఉష్ణోగ్రత నియంత్రణ లేని రిఫ్రిజిరేటర్లు, విని యోగ తేదీలు లేకుండా నిల్వ చేసిన మాంసం, సాస్‌లు, గ్రేవీలు, అల్లం తదితర పదార్థాలు గుర్తించారు. పెస్ట్ కంట్రోల్, ఆహార నిర్వహణ సిబ్బంది మెడికల్ ఫిట్‌నెస్‌కు సంబంధించిన రికార్డులు అందుబాటులో లేవని గుర్తించారు. హోటల్‌కు ఇంప్రూవ్‌మెంట్ నోటీసు జారీ చేసి, ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్, నాలుగు సర్వైలెన్స్ శాంపిళ్లను సేకరించారు. 10 కిలోల మాంసం ఉత్పత్తులు, 5 కిలోల కూరగాయలు, 30 కిలోల గ్రేవీలు, 10 కిలోల టీ పౌడ.. మొత్తం 55 కిలోల అనుమానాస్పద మానవ ఆహారానికి మానవ ఆహార వినియోగానికి పనికిరాని ఆహార పదార్థాలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. రెండు హోటళ్లలో, మొత్తం 138 కిలోల మానవాహారం వినియో



గానికి పనికిరాని అటు వంటి ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్యరీత్యా అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఆహార పరిరక్షణ నిబంధనలను ఉల్లం ఘించే సంస్థలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని అధికారులు స్పష్టం చేశారు. తనిఖీ లు ఇలాగే కొనసాగుతాయని, వ్యాపారు లు బాధ్యతాయుతంగా ఆహార పరిరక్షణ ప్ర మా ణాలను పాటించాలని సూచించారు. లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి జ్యోతిర్మయి హెచ్చరించడం జరిగింది.



# శ్రీ సోమనాథ క్షేత్రంలో... శ్రీమహా మృత్యుంజయ యాగం



**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 09:**

సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ చౌటుప్పల్ లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో శ్రీ మహా మృత్యుంజయ యాగం ఘనంగా నిర్వహించారు. వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములతో శాస్త్రప్రకారం నిర్వహించిన ఈ యాగంలో శ్రీ సోమనాథ మహర్షి శిష్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రకృతి నుంచి సేకరించిన సమిధలను ఉపయోగించి నిర్వహించిన ఈ యజ్ఞం అనంతరం శ్రీ సోమనాథ మహర్షి క్షేత్రంలో శివలింగానికి క్షీరాభిషేకం చేశారు. మహర్షికి హారతి సమర్పించారు. సోమనాథుని మహత్యాన్ని కీర్తిస్తూ భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా సోమనాథ క్షేత్రం



చౌటుప్పల కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ మాట్లాడుతూ, మహర్షుల వారి ఆదేశానుసారం ప్రతినెలా మాస శివరాత్రి రోజున లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తితో మనస్ఫూర్తిగా అంకిత భావంతో ఈ యజ్ఞంలో పాల్గొనే భక్తుల మనోభీష్టం నెరవేరుతుందని చెప్పారు. సోమనాథ క్షేత్రం చౌటుప్పల్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మండలోజు సుభాష్ చంద్ర చారి, కార్యదర్శి గట్టు ప్రభాకర్ గుప్తా, ఉప కార్యదర్శి చిరు



వెల్ల రవీందర్, కోశాధికారి ఊరా కృష్ణ మూర్తి, మహర్షుల వారి శిష్యులు భక్తులు పాల్గొన్నారు.



# రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలి

**మునుగోడు,సెప్టెంబర్ 9 (వెలుతురు):**

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని శాస్త్రీయ పద్ధతులు పాటించాలని మునుగోడు పీఏసీఎస్ ఆత్మ చైర్మన్ వెమిరెడ్డి సురేందర్‌రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం పులిపలుపుల రైతువేదికలో ఆత్మ ఆధ్వర్యంలో ఆరిపిఎల్ రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కందులు,పెసలు, మినుములు, పత్తి పంటల్లో సమగ్ర యాజమాన్యం,విత్తన ఎంపిక,విత్తే సమయం, కలుపు నివారణ, సమతుల్య ఎరువుల వినియోగం, పురుగు–తెగుళ్ల నియంత్రణ,తేమ సంరక్షణపై ఏఆర్ఎస్ కంపాసాగర్ శాస్త్రవేత్తలు డా. అనిల్,డా. శ్రీధర్ అవగాహన కల్పించారు.తక్కువ వర్షపాతం ఉన్నప్పుడు తక్కువ నీటితో సాగయ్యే పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలను పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. పంటల్లో తేమను కాపాడేందుకు అంతరకృషి, మల్చింగ్, సేంద్రియ పదార్థాల వినియోగం చేపట్టాలని, అవసరానికి మించి నత్రజని ఎరువులు వాడొద్దని తెలిపారు. పత్తిలో గులాబీ పురుగు,రసం పీల్చే పురుగుల ఉధృతిని గమనించి, అవసరమైనప్పుడే పురుగుమందులు వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో



చందూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,సర్పంచ్ కంభంపాటి జ్యోతి, ఏడీఏ వేణుగోపాల్, ఎంఏఓ పద్మజ,ఏఈఓ, సర్పంచ్,ఏటీఎం సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పాత బజార్లో గోల్డెన్ యూత్ వినాయకుడి జన జాతర....!!

- 29 ఏళ్లుగావైభవంగా కొనసాగుతున్న గోల్డెన్ యూత్ వినాయక ఉత్సవాలు..
- కరీంనగర్లో ప్రత్యేకతను చాటుకుంటున్న గోల్డెన్ యూత్....
- ప్రతి ఏటా ఇక్కడ కొలువుదీరే వినాయకుడి రూపానికి ప్రత్యేకత
- ఈసారి ప్రత్యేక ఆకర్షణగా 'మహాదేవ' అవతారం లో గణనాథుడు.
- గోల్డెన్ యూత్ వినాయకుడి దర్శనం కోసం తెలంగాణ నలుమూలల నుండి ప్రతి ఏట భారీ ఎత్తున తరలివస్తున్న భక్తులు.
- (29 ఏళ్ల గోల్డెన్ యూత్ వినాయక ఉత్సవాల నిర్వహణపై ప్రత్యేక కథనం)

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 09:**

వినాయక చవితి వచ్చిందంటే కరీంనగర్ పాత బజార్ జన జాతరను తలపిస్తుంది. ఇక్కడి గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలకు కరీంనగర్ నగరం తో పాటు తెలంగాణలోనే ఓ ప్రత్యేకత, గుర్తింపు వచ్చింది.ప్రతి ఏడాది వినూత్న రూపంలో భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్న గోల్డెన్ యూత్ 1/ఏ ఈసారి మహాదేవుని అవతారంలో భారీ గణనాధున్ని ప్రతిష్ఠించి , వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సిద్ధమైంది. విగ్రహ నిర్మాణ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకోవడంతో పాత బజార్లో ఆధ్యాత్మిక శోభ, సందడి వాతావరణం నెలకొంది....

**ప్రతి సంవత్సరం.. ఓ ప్రత్యేక అవతారం లో వినాయకుడు..**

గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో 29 ఏళ్లుగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఏటా ప్రత్యేకతను తీసుకురావడమే లక్ష్యంగా నిర్వాహకులు ముందుకు కొనసాగుతున్నారు. 2024లో నవరస గణనాథులుగా, 2025లో సప్త చిరంజీవుల రూపాల్లో గణపతులను కొలువుదీర్చి భక్తులను ఆకట్టుకున్నారు. ఈ ఏడాది మహాదేవ అవతారంలో భారీ గణనాథుడిని ఏర్పాటు చేస్తున్నారు. విభిన్న ఆలోచనలతో ప్రతిఏటా కొత్త అవతారాన్ని సమస్త భక్తజనులకు పరిచయం చేస్తూ వస్తుండటంతో ఈ ఉత్సవాలకు కరీంనగర్ జిల్లా నే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది.

**తెలంగాణ నలుమూలల నుంచి భక్తుల రాక**

వినూత్న రూపాల్లో ఏర్పాటు చేస్తున్న భారీ గణపతి విగ్రహాలను చూసేందుకు ప్రతి ఏడాది కరీంనగర్తో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇక్కడికి తరలివస్తున్నారు. ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపం లో చేపట్టే ప్రత్యేక ఆకర్షణీయమైన డెకరేషన్లు అలంకరణలు, లైటింగ్ లతో పాటు ప్రత్యేకతను చాటి చెప్పే భారీ వినాయక విగ్రహం భక్తులకు కనువిందు చేస్తున్నాయి. గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో జరిగే నవరాత్రి ఉత్సవాలతో పాత బజార్ ప్రాంతం భక్తజనులతో కిటకిటలాడుతుంది. ఈసారి మహాదేవ అవతారంలోని గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. ఈ విగ్రహం కోసం రూ.5.5 లక్షల నుండి 6.5 లక్షల వరకు ఖర్చు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విగ్రహం కోసం ప్రత్యేకమైన డిజైన్ను రూపొందించి, దానిని కళాకారులకు అందించిన అనంతరం, వారు సుమారు 60 రోజుల పాటు శ్రమించి విగ్రహానికి తుది రూపాన్ని తీసుకొచ్చారు. భారీ ఆకృతి, ప్రత్యేక రూపకల్పనతో ఏర్పాటు చేస్తున్న ఈ విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకోనుంది.

**వినాయక నవరాత్రి వేడుకలకు భారీ ఎత్తున రూ.22 లక్షల వరకు ఖర్చు.... భక్తుల సౌకర్యార్థం సకల ఏర్పాట్లు చేసినని ర్వాహకులు కోడూరి అంబరీష్ గౌడ్....**

"చిన్నప్పటి నుంచే వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నాం. ఈ ఏడాదితో మాగోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు 29వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాం.. ఇన్నేళ్లుగా వినాయకుడిపై ఉన్న భక్తితో పాటు, ప్రజలకు ప్రతి సంవత్సరం ఏదో ఒక కొత్తదనాన్ని చూపించాలనే ఆలోచనతో ఉత్సవాలను నిర్వహిస్తున్నాం.తెలంగాణలో మరెక్కడా లేని విధంగాప్రతి ఏడాది ఒక్కో ప్రత్యేక అవతారంలో గణనాథుడిని ప్రతిష్ఠించడం మా ప్రత్యేకతగా మారింది. ఈసారి కూడా భక్తులను, కరీంనగర్ నగరవాసులను ఆకట్టుకునేలా వినూత్న ఆలోచనతో భారీగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాం. విగ్రహం, అలంకరణలు, ఇతర ఏర్పాట్లు కలిపి సుమారురూ.22 లక్షల వరకు ఖర్చుఅవుతోంది.



వినాయకుడిని ప్రతిష్ఠించడం ఎంత ఘనంగా ఉంటుందో,నిమజ్జన కార్యక్రమాన్ని కూడా అదే స్థాయిలో భారీ ఎత్తున నిర్వహించేందుకుఏర్పాట్లు చేస్తున్నాం. ప్రతి ఏడాది మా వినాయక ఉత్సవాలు కరీంనగర్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రజలు, భక్తులు అందిస్తున్న సహకారం, ఆదరణ మాకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోంది.ఈ 29 ఏళ్ల ప్రయాణంలో గణనాథుడి ఆశీస్సులతో ఎన్నో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాం. ఈసారి కూడా అందరి సహకారంతో మరింత వైభవంగా ఉత్సవాలను నిర్వహించి,కరీంనగర్లోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా గుర్తుండిపోయేలా మా గణనాథుడి వేడుకలను నిర్వహించాలన్నదే మా లక్ష్యం.మని గోల్డెన్ యూత్ నిర్వాహకుడు కోడూరి అంబరీష్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కోడూరు అంబరీష్ తెలిపారు. ప్రధానంగా పాత బజార్ వినాయక చవితి నవరాత్రుల వరకు భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో రద్దీ నియంత్రణ, భక్తుల సౌకర్యం, ప్రసాద వితరణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేస్తున్నట్లు కోడూరి అంబరీష్ గౌడ్ తెలిపారు.

## తెలంగాణ భాషా యాసకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ప్రజాకవి కాళోజీ: మేయర్ కొలగాని శ్రీనివాస్

- కరీంనగర్లో కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలు

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 09:**



కరీంనగర్ నగరంలోని రేకుర్తి 19వ డివిజన్లో ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు గారి 112వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు గారి విగ్రహానికి కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవితాలను, వారి భావోద్వేగాలను, భాషా యాసను తన రచనల ద్వారా ఎలుగెత్తి చాటిన మహోన్నత ప్రజాకవి అని కొనియాడారు. తెలంగాణ భాషలోని మాధుర్యాన్ని, తెలంగాణ యాసలోని ప్రత్యేకతను తన సాహిత్యంతో ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి కాళోజీ అని అన్నారు.సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, ప్రజా సమస్యలపై తన కలం ద్వారా నిరంతరం పోరాడిన కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కాళోజీ ఆలోచనలు, రచనలు, ప్రజాస్వామ్య విలువలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు.కాళోజీ నారాయణరావు వంటి మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్, కాళోజీ నగర్ కాలనీల అధ్యక్షులు రమణారెడ్డి, నారాయణ రెడ్డితో పాటు పలువురు డివిజన్ నాయకులు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

- డీఎస్పీ వెంకటరెడ్డి
- అండర్–14 అండర్–17 బాలికల విభాగాల్లో నెక్సస్ టెక్నో స్కూల్కు ప్రథమ స్థానాలు

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 09 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనబరిచిన నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. అండర్–14, అండర్–17 బాలికల కోకో విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించడం పట్ల విద్యార్థులను, ప్రిన్సిపాల్, పీఈటీ, ఉపాధ్యాయ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.అనంతరం డీఎస్పీ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. మండలస్థాయి, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు



సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, పీఈటీ వంశీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఎన్.ఆర్.ఐ. సెల్ జిల్లా కన్వీనర్గా బయ్యని చంద్రశేఖర్

**మోత్కూర్ సెప్టెంబర్ 09, వెలుతురు :**



భారతీయ జనతా పార్టీ ఎన్ఆర్ఐ సెల్ సూర్యాపేట జిల్లా కన్వీనర్గా బయ్యని చంద్రశేఖర్ నియమితులయ్యారు. పార్టీ అనుబంధ సంఘాలను మరింత బలోపేతం చేయాలన్న రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్. రామచందర్రావు ఆదేశాల మేరకు తనను జిల్లా కన్వీనర్గా నియమించినట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్యతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఎన్ఆర్ఐ సెల్ను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని బయ్యని చంద్రశేఖర్ పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.

## ఉపాధ్యాయ మిత్రరత్న అవార్డు అందుకున్న చేతరాశి అంజయ్య

**మోత్కూర్, సెప్టెంబర్ 09,వెలుతురు :**



బుజిలాపురం గ్రామ మాజీ సర్పంచ్,ఇండియన్ రెడ్ క్రాస్ డైరెక్టర్, సామాజిక సేవా కార్యకర్త చేతరాశి అంజయ్య ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇండియన్ డెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి గారి చేతుల మీదుగా ఉపాధ్యాయ మిత్రరత్న అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును సామాజిక సేవకుడు సూరోజు భాస్కరా చారికి చెందిన సంస్థ ప్రధానం చేసినట్లు అంజయ్య తెలిపారు. అంజయ్య మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుండి బుజిలాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు అండగా ఉన్నానని, పదవ తరగతి విద్యార్థులకు ప్రతీ సంవత్సరం ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తూ, ఉపాధ్యాయులకు గురు పుజోత్సవాలు ఘనంగా నిర్వహిస్తానని అన్నారు. అవార్డును తనకు ప్రకటించినందుకు భాస్కరా చారి కి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరజ్ భాస్కర చారి,మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గడ్డం స్వప్న, స్థానిక ఎంఈఓ సత్యనారాయణ, కౌన్సిలర్ అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

- పాల్గొన్నా సూపరింటెండెంట్ డాక్టర్ శివ దయాల్ ,
- జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్.

**కౌడిపల్లి వెలుతురు, సెప్టెంబర్ 09.**



మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ శివ దయాల్, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ తో కలిసి ఆస్పత్రిని పరిశీలించారు. మండల కేంద్రంలో రూ.10 కోట్లతో కొత్తగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఆపరేషన్ థియేటర్ ను, వైద్య పరికరాలను, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అదేవిధంగా సూపరింటెండెంట్, సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, వైద్య సిబ్బందితో కలిసి ఆస్పత్రి ప్రారంభోత్సవం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొత్త గా వచ్చిన డాక్టర్స్, నర్సుల తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన బిసి సంక్షేమ శాఖ

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 09:**

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి హాజరై కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానం, వారి కష్టాలు, ఆకాంక్షలను తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిన ప్రజాకవి అని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తాయని, కాళోజీ



ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ జయంతిని నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. తెలంగాణ మాండలిక భాషకు, ప్రజల యాసకు కాళోజీ విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. సమాజంలోని అసమానతలు, అన్యాయాలపై తన రచనల ద్వారా ప్రశ్నించిన కాళోజీ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలుగు భాషను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ అధికారి కేషు రామ్, కలెక్టరేట్ ఏ.ఓ సునిల్, సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల అరెస్టులకు నిరసనగా వినతిపత్రం



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 09 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ జనసేన పార్టీ రాష్ట్ర నాయకుల అరెస్టులకు నిరసనగా నారాయణఖేడ్లో జనసేన పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిద్ధు, నవీన్, అఖిల్, పవన్, భరత్, దత్తు కలిసి నారాయణఖేడ్ డీఎస్పీ మరియు ఎస్సైలకు వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర నాయకుల అరెస్టులను ఖండించిన వారు, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కులను కాపాడాలని పోలీసులను కోరారు.




## దశదినకర్మకు హాజరైన సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి



**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 09:**

గ్రామం కొమ్మాయిగూడెం డాక్టర్ వీరమల్ల లింగస్వామి, తల్లి దేవమ్మ దశదినకర్మకు హాజరైన సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ తీరుపాల ఐలయ్య, గోపగోని శ్రీనివాస్, గోపగోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి, కుషాయిగూడలలో ఆర్.ఎస్.బి ఫ్యాక్టరీ అవుట్-లెట్ 'డబుల్ ధమాకా' సేల్ ప్రారంభం

- నటి రష్మి గౌతమ్ చేతుల మీదుగా వేడుకగా ప్రారంభోత్సవం

**ఉప్పల్, సెప్టెంబర్ 09(వెలుతురు):** నిజాంపేట్, అమీర్‌పేట్లలో లభించిన విశేష ఆదరణతో ఆర్.ఎస్.బి ఫ్యాక్టరీ అవుట్-లెట్ జంట నగరాల్లో మరో భారీ ప్రదర్శనకు శ్రీకారం చుట్టింది. కూకట్‌పల్లి, కుషాయిగూడ (ఈసీఐఎల్ 'ఎక్స్' రోడ్స్) కేంద్రాలుగా నిర్వహించే 'డబుల్ ధమాకా' మెగా సేల్స్ ఎగ్జిబిషన్లను ప్రముఖ టీవీ వ్యాఖ్యాత, నటి రష్మి గౌతమ్ సెప్టెంబర్ 9న వేర్వేరుగా ఘనంగా ప్రారంభించారు.

**హోల్‌సేల్ ధరలకే నాణ్యమైన ఉత్పత్తులు**

రాబోయే పండుగల సీజన్‌ను పురస్కరించుకుని మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తయారీదారుల నుంచే వస్త్రాలు, హోమ్ నీడ్స్ ఇక్కడ అందుబాటులో ఉంచారు. మహిళలకు సంప్రదాయ పట్టుచీరలు, ఫ్యాన్సీ డ్రెస్సులు, పురుషులకు ఫార్మల్, క్యాజువల్ దుస్తులు, పిల్లల బట్టలతో పాటు బెడ్‌షీట్లు, కర్టెన్లు వంటి హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తులను ప్రత్యేక ఫ్యాక్టరీ ధరలకే విక్రయిస్తున్నారు.

**ప్రదర్శన వేదికలు – సమయాలు**

కూకట్‌పల్లి సేల్ (సెప్టెంబర్ 9 నుండి 17 వరకు): శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మండపం, కుషాయిగూడ సేల్




(సెప్టెంబర్ 9 నుండి 16 వరకు): శ్రీలక్ష్మి కన్వెన్షన్, ఈసీఐఎల్ దగ్గర, పరిసర ప్రాంతాల ప్రజలు, వస్త్రప్రియులు ఈ ప్రదర్శనలను సందర్శించి నాణ్యమైన ఉత్పత్తులను రాయితీ ధరలకు పొంది ఆర్థిక లబ్ధి పొందాలని ఆర్.ఎస్.బి యాజమాన్యం కోరింది.

# బస్తీ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

- వైద్యాధికారులు సిబ్బంది సమయ పాలన పాటించాలి
- ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలి
- నాని కమ్యూనికేబుల్ డిసీస్ సర్వే, స్క్రీనింగ్, ఫాలో అప్ ప్రతిరోజు చేయాలి
- దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు అన్ని రకాల మందులు అందించాలి
- హైదరాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్ బుధవారం రోజున బోరబండ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా DM&HO గారు హాజరు రిజిస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, లాబొరేటరీ కేంద్రాన్ని, వివిధ రికార్డులు మరియు పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గర్భిణీల స్త్రీల సంరక్షణ, శిశు టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధులు నియంత్రణ, జూలై నెల డెంగ్యూ మాసమైనందు వలన మలేరియా, డెంగీ, చికున్‌గునియా నివారణకు ఇంటింటి ఆరోగ్య సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని,



అలాగే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో వైద్యాధికారి మరియు సిబ్బంది హాజరైనారు.



# సైబరాబాద్ కమిషనరేట్‌లో కాలోజీ జయంతి





**గచ్చిబౌలి, వెలుతురు సెప్టెంబరు 9:** తెలంగాణ భాష, యాస, సంస్కృతికి విశేష సేవలందించిన ప్రజాకవి కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాలోజీ చిత్రపటానికి సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ యం. రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలోజీ సాహితీ, సామాజిక సేవలను అధికారులు, పోలీసు సిబ్బంది స్మరించుకున్నారు.ప్రజల భాషలోనే ప్రజల సమస్యలను తన రచనల్లో ప్రతిబింబించిన కాలోజీ.. తెలంగాణ ప్రజల జీవన విధానం, కష్టాలు, ఆకాంక్షలకు తన కలంతో గొంతుకగా నిలిచారని సీపీ రమేష్ పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలు, అన్యాయాలు, అసమానతలపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.తెలంగాణ భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కాలోజీ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ యాసను, ప్రజల నుడికారాన్ని సాహిత్యంలో గౌరవప్రదంగా నిలిపిన ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అర్థం చేసుకుని, వాటిపై స్పందించే తత్వం కాలోజీ నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.పోలీసు శాఖ ప్రజలతో మరింత సన్నిహితంగా పనిచేస్తూ వారి సమస్యలకు పరిష్కారం చూపే క్రమంలో ప్రజా భాష, ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొని కాలోజీకి ఘనంగా నివాళులర్పించారు.

# "ఛలో హైదరాబాద్" కార్యక్రమం తాత్కాలిక వాయిదా

- తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) - హైదరాబాద్ జిల్లా

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10వ తేదీన నిర్వహించ తలపెట్టిన "ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీ విక్రమ్ కుమార్ మరియు కన్వీనర్ శ్రీ ఎమ్. బి. కృష్ణ యాదవ్ గార్లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (Chief Secretary) గారు TGEJAC రాష్ట్ర నాయకత్వంతో సమగ్రమైన చర్చలు జరిపారు. ఉద్యోగుల న్యాయమైన కోరికలను పరిగణనలోకి తీసుకుని, ఈ నెల 10న జరగబోయే "ఛలో హైదరాబాద్" పిలుపును ఉపసంహరించుకోవాలని లేదా వాయిదా వేసుకోవాలని గౌరవ సీఎస్ గారు కోరారు.ఉద్యోగుల ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వం తరపున సాధ్యాసాధ్యాలపై ఈ నెల 18/09/2026 నాటికి రాతపూర్వక సమాధానం (Written Response) ఇస్తామని, అదే రోజున మరొకసారి ఉన్నత స్థాయి చర్చల సమావేశం ఏర్పాటు చేస్తామని గౌరవ ప్రధాన కార్యదర్శి హామీ ఇచ్చారు.ప్రభుత్వ విజ్ఞప్తిపై స్పందించిన రాష్ట్ర TGEJAC నాయకత్వం అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో అన్ని అనుబంధ సంఘాల నాయకుల అభిప్రాయాలను సేకరించిన అనంతరం, ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వడమే సరైనదిగా భావించి, 10/09/2026 నాడు నిర్వహించాల్సిన "ఛలో హైదరాబాద్"



కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు.ప్రభుత్వంతో ఈ నెల 18న జరిగే చర్చల అనంతరం, 19/09/2026 నాడు TGEJAC మరొకసారి సమావేశమై ప్రభుత్వ రాతపూర్వక హామీలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శ్రీ విక్రమ్ కుమార్ మరియు శ్రీ కృష్ణ యాదవ్ గార్లు మాట్లాడుతూ – "ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి తాము హైదరాబాద్ జిల్లా పరిధిలోని వివిధ కార్యాలయాలు, యూనిట్లను సందర్శించినప్పుడు ఉద్యోగుల నుంచి లభించిన అపూర్వ స్పందనకు, మద్దతుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఉద్యోగులు చూపించిన ఈ ఐక్యతే ప్రభుత్వాన్ని చర్చలకు ముందుకు వచ్చేలా చేసిందని, మున్ముందు కూడా TGEJAC పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమానికి ఇదే రకమైన సహకారాన్ని అందిస్తూ, ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని కోరారు.ఏమే ఖాదర్ సెక్రటరీ tgos. కులాడి శ్రీనివాస్. సెక్రెటరీ tngos.

# POCSO , అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్, సైబరాబాద్ పరిధిలో నమోదైన Cr.No. 642/2023, U/s: 376AB, 506 IPC, POCSO చట్టంలోని సెక్షన్ 5(m)(i) r/w 6 మరియు SC/ST (POA) Act, 2015 లోని సెక్షన్ 3(2)(v) కింద నమోదైన కేసులో నిందితుడు మీనగల వేణుగోపాల్ @ వేణు, తండ్రి పేరు ఎం. వెంకటేశ్వర్లు, వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి: సెంట్రింగ్ పని, నివాసం: రాఘవేంద్ర కాలనీ, కొండాపూర్, స్వస్థలం: పెనెల్లి, మంచవరం మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ,రూ.3,000/- జరిమానాకు గురయ్యాడు.ఈ కేసులో కొండాపూర్, సైబరాబాద్ ప్రాంతానికి చెందిన మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగింది. నిందితుడు బాధితురాలి ఇంటి సమీపంలో నివసిస్తూ సెంట్రింగ్ పని చేసేవాడు. రెండవ తరగతి చదువుతున్న మైనర్ బాలికను నిందితుడు తన గుడిసె వద్దకు తీసుకెళ్లి, ఆమెపై పలు మార్లు బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని బాధితురాలిని బెదిరించాడు. బాధితురాలు ఈ విషయాన్ని తన తల్లి మరియు ఇతర కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో, బాధితురాలి తల్లి 16.05.2023న పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం బాధితురాలికి సివిల్ సర్జన్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించగా, లైంగిక దాడికి అనుగుణంగా గాయాలు ఉన్నట్లు నిర్ధారించబడింది. ఫోరెన్సిక్ పరీక్షల్లో సేకరించిన ఆధారాల్లో మానవ వీర్యం మరియు శుక్రకణాలు ఉన్నట్లు నిర్ధారణ అయిం ది. నేరానికి సంబంధించి బాధితురాలి దుస్తులు మరియు ఉపయోగించిన దుప్పటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో బాధితురా లు, ఆమె కుటుంబ సభ్యులు, ఇతర సాక్షులు, పోలీసు అధికారులు మరియు ఫోరెన్సిక్ నిపుణు ల వాంగ్మూలాలను నమోదు చేశారు. నిందితు డిని 18.05.2023న అరెస్టు చేసి, సమగ్ర దర్యాప్తు అనంతరం సంబంధిత న్యాయస్థానంలో



చార్జ్‌షీట్ దాఖలు చేశారు.కేసుపై పూర్తి స్థాయి విచారణ అనంతరం, Hon'ble Fast Track Special Judge for Trial and Disposal of Rape and POCSO Act Cases, RR District at Rajendranagar నిందితుడిని దోషిగా నిర్ధారించి, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,000/- జరిమానా విధించింది. అంతేకాకుండా బాధితురాలికి రూ.3,00,000/- పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు మరియు న్యాయస్థానంలో పటిష్టమైన ప్రాసిక్యూషన్ ద్వారా నిందితుడికి శిక్ష పడేలా కృషి చేశారు. మాధాపూర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. శ్రీనివాస్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి విచారణ సమయంలో సమర్థవంతమైన వాదనలు మరియు చర్యలు చేపట్టి నిందితుడికి శిక్ష పడేలా విశేష కృషి చేశారు.

# నార్త్ సిటీ హై స్కూల్ ఆధ్వర్యంలో ఉత్తమ గురువులకు సన్మానం

**సూరారం వెలుతురు సెప్టెంబర్ 09:** సూరారంలోని నార్త్ సిటీ హై స్కూల్ లో స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులను సత్కరించారు. . ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధిగా ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకారిణి భారతీయం సత్యవాణి, కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారిణి జెమిని కుమారి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జీతయ్య, జోషి ప్రవీణ్ కుమార్ సంధ్య, డి. చంద్రశేఖర్ కరుణ, భారతి, పి. అరుణ, సురేష్ బాబు వెంకటలక్ష్మి, సుకృతి లను సత్కరించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ టీచర్-ఈశ్వరయ్య పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఫౌండర్ కోల రవీందర్, డైరక్టర్ శ్రీకాంత్, అకడమిక్ డైరక్టర్ యోగేష్ చంద్రలు పాల్గొన్నారు.






# హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద డ్రైనేజ్ సమస్య

- హోటల్ యాజమాన్యానికి మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హెచ్చరిక

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలోని వై జంక్షన్ వద్ద నెలకొన్న తీవ్రమైన డ్రైనేజ్ సమస్యపై స్థానికుల ఫిర్యాదు మేరకు మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తక్షణమే స్పందించారు. ఈ నేపథ్యంలో ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించి, రాకపోకలకు కలుగుతున్న ఇబ్బందులను పరిశీలించారు. పరిశీలనలో భాగంగా సమీపంలోని హోటళ్ల నిర్వహణ లోపాల వల్లే ఈ సమస్య తలెత్తుతున్నట్లు గుర్తించారు.వెంటనే స్పందించిన ఆమె హోటల్ యాజమానులను అక్కడికి పిలిపించి, డ్రైనేజ్ సమస్యను తక్షణమే సరిదిద్దుకోవాలని ఆదేశించారు. ఒకవేళ నిర్లక్ష్యం వహిస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు మహేష్, పాషా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించిన రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం




- ఉపసర్పంచ్‌ల ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి – కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆకుబత్తిని విజయ్ కుమార్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలువురు ఉపసర్పంచ్‌లు పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీమతి దివ్య ఐఏఎస్ గారిని కలిసి ఉపసర్పంచ్‌ల సమస్యలు, హక్కులకు సంబంధించిన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఆకుబత్తిని విజయ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉపసర్పంచ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి రావాల్సిన హక్కులు, అధికారాలు మరియు గౌరవం విషయంలో స్పష్టత అవసరమన్నారు. ఉపసర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

**ప్రధాన డిమాండ్లు:**

- ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను కొనసాగించాలి.
- అభివృద్ధి పనుల శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌ల పేర్లను అధికారికంగా పొందుపరచాలి.
- ఉపసర్పంచ్‌లకు గౌరవ వేతనం ప్రకటించాలి.
- స్టాండింగ్ కమిటీలలో ఉపసర్పంచ్‌లను వైస్ చైర్మన్‌లుగా ప్రకటించాలి.



- అవిశ్వాస తీర్మానం నాలుగు సంవత్సరాల తర్వాత మాత్రమే ప్రవేశ పెట్టేలా నిబంధనలు తీసుకురావాలి.
- గ్రామ పంచాయతీ తీర్మాన పుస్తకాల్లో ఉపసర్పంచ్‌ల సంతకం తప్పనిసరి చేయాలి.

ఈ డిమాండ్లపై పంచాయతీరాజ్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని ఫోరం నాయకులు తెలిపారు. ఉపసర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో బొట్ల కార్తీక్ తో పాటు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆకుబత్తిని విజయ్ కుమార్ ,వరంగల్ జిల్లా అధ్యక్షులు దండ నరేష్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు దీపక్ ముండే, రాష్ట్ర కార్యదర్శి మట్ట శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పల్లవి ,మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి రెడ్డి లు వున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు ఒకే సామాజిక వర్గానికి ఇస్తారా ?

- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ గా బీసీలు ఎవరు కనబడలేదా ??
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం అనేది ఒట్టి డ్రామా మాత్రమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవులు అన్నింటిని ఒకే ఒక సామాజిక వర్గాన్ని కేటాయిస్తూ బీసీలకు బీసీలకు మొండి చేయి చూపిస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ గా ఆ పదవికి అర్హులైన ఒక్క బీసీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కనబడలేదా అని లింగంగౌడ్ ఆరోపించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ గా రిటైర్డ్ అయిన మాజీ ఐఆర్ఎస్ లక్కడి రాజశేఖర్ రెడ్డి మాత్రమే అర్హుడా అని అన్నారు. అన్ని రంగాల్లో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తామని చెప్పి,5 శాతం లేని వారికి ముఖ్యమైన పదవులు కేటాయిస్తు బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు.

# ప్రభుత్వ వైద్యం – పేదవాడి హక్కా?

**డబ్బుతో కొనుక్కోవాల్సిన వస్తువా?**

**వైద్యసేవకు ఖర్చు తప్పకుండా ఉంటుంది. వైద్యులు, నర్సులు, మందులు, పరీక్షలు, పరికరాలు, ఆసుపత్రుల నిర్వహణ—— అన్నింటికీ నిధులు అవసరం. కానీ ఆ ఖర్చును అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి అప్పటికప్పుడు తన జేబు నుంచే భరించాల్సిన పరిస్థితి ఉండకూడదు. ప్రజలు చెల్లించే పన్నులతో ప్రభుత్వం నాణ్యమైన వైద్యాన్ని అందించాలి. వైద్యం వ్యాపార వస్తువు మాత్రమే కాదు——ప్రతి మనిషి గౌరవంగా జీవించడానికి అవసరమైన ప్రాథమిక హక్కు.**

### ప్రభుత్వ వైద్యాన్ని ఎంతమంది ఉపయోగించుకుంటున్నారు?

### 2025లో దేశవ్యాప్తంగా 1,39,732 కుటుంబాలను పరిశీలించిన NSO 80వ రౌండ్ ఆరోగ్య సర్వే ప్రకారం:

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య కేంద్రాల ఔట్‌పేషెంట్ సేవల వినియోగం 2014లో 28 శాతంగా ఉండగా, 2025లో 35 శాతానికి పెరిగింది.ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో ఔట్‌పేషెంట్ చికిత్సకు మధ్యస్థ ప్రత్యక్ష వైద్య ఖర్చు సున్నాగా నమోదైంది. అంటే కనీసం సగం కేసుల్లో వైద్య ఖర్చు లేదని అర్థం; ప్రతి ఒక్కరికీ అన్ని ఖర్చులూ సున్నా అని కాదు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరిన కేసుల్లో సగానికి పైగా కేసులకు మధ్యస్థ జేబు ఖర్చు సుమారు ₹1,100గా ఉంది.ప్రభుత్వ ఆరోగ్య బీమా లేదా ఆర్థిక సహాయ పథకాల పరిధి గ్రామీణ ప్రాంతాల్లో 45.5 శాతం, పట్టణ ప్రాంతాల్లో 31.8 శాతానికి చేరింది.గ్రామీణ ప్రాంతాల్లో 66.8 శాతం ప్రసవాలు, పట్టణ ప్రాంతాల్లో 47 శాతం ప్రసవాలు ప్రభుత్వ వైద్య సంస్థల్లో జరిగాయి. NSO 80వ రౌండ్ ఆరోగ్య సర్వే వివరాలుఈ సంఖ్యలు ప్రభుత్వ వైద్యంపై ప్రజల ఆధారపడటం పెరుగుతున్నట్లు సూచిస్తున్నాయి. అయితే బీమా పరిధిలో ఉండటం, ఆసుపత్రికి వెళ్లడం, పూర్తిగా ఉచిత చికిత్స పొందడం——మూడు వేర్వేరు విషయాలు.

### నిరుపేద కుటుంబాలు ఎంతవరకు ప్రయోజనం పొందుతున్నాయి?

తెలంగాణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ–చేయూత పథకం కింద అర్హమైన కుటుంబానికి సంవత్సరానికి ₹10 లక్షల వరకు చికిత్సా రక్షణ, 1,672 వైద్య ప్యాకేజీలు, 21 స్పెషాలిటీ సేవలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. సుమారు 90.10 లక్షల బీపీఎల్ కుటుంబాలు ప్రయోజనం పొందుతాయని అంచనా వేసింది. అయితే ఇది అర్హత ఉన్న కుటుంబాల అంచనా మాత్రమే; వాస్తవంగా చికిత్స పొందిన ప్రత్యేక కుటుంబాల సంఖ్య కాదు. తెలంగాణ ప్రభుత్వ చేయూత పథకం

### వాస్తవ ప్రయోజనాన్ని తెలుసుకోవాలంటే ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఈ వివరాలను బహిరంగంగా ప్రకటించాలి:

చికిత్స పొందిన ప్రత్యేక కుటుంబాల సంఖ్య

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగిన చికిత్సల విభజన

తిరస్కరించిన ఆరోగ్యశ్రీ కేసులు——కారణాలు

ఆసుపత్రిలో ఉచితంగా లభించక బయట కొనుగోలు చేసిన మందులు, పరీక్షలు

జిల్లా, గ్రామీణ–పట్టణ ప్రాంతాల వారీగా లబ్ధిదారులు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగులు, వలస కార్మికులు, అసంఘటిత కార్మికులకు చేరుతున్న సేవలు

రోగుల ఫిర్యాదులు, వాటి పరిష్కారాలు

ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నప్పటికీ పేదలు ఎందుకు పూర్తిగా ఉపయోగించుకోలేకపోతున్నారు?

ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స ఉచితమైనా లేదా తక్కువ ఖర్చుతో లభించినా, పేద కుటుంబాలకు అనేక కనిపించని భారాలు ఉంటాయి:

ఆసుపత్రి దూరంగా ఉండటం, ప్రయాణ ఖర్చు

రోజువారీ కూలి లేదా ఉపాధి కోల్పోవడం

ఎక్కువసేపు క్యూలో వేచి ఉండాల్సి రావడం

వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది కొరత


అవసరమైన మందులు లేక బయట కొనుగోలు చేయడంస్కానింగ్, రక్తపరీక్షలు బయట చేయించుకోవడం

సరైన రిఫరల్ వ్యవస్థ లేక ఒక ఆసుపత్రి నుంచి మరొకదానికి తిరగడంఆరోగ్యశ్రీ ప్యాకేజీలో వ్యాధి లేదా చికిత్స లేకపోవడంఅర్హత పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ వివరాల్లో సమస్యలుపథకాలపై సరైన అవగాహన లేకపోవడం

డిశ్చార్జ్ తర్వాత మందులు, ఫాలోఅప్ చికిత్సకు ఖర్చు

రోగితో వచ్చిన సహాయకుడికి భోజనం, వసతి సమస్య

అందువల్ల ఆసుపత్రిలో బిల్లు లేకపోయినా, ఒక పేద కుటుంబం అప్పులపాలు కావచ్చు.తెలంగాణలో గతంలో గుర్తించిన లోపాలుతెలంగాణ ప్రభుత్వ వైద్య వ్యవస్థపై 2016–17 నుంచి 2021–22 వరకు పరిశీలించిన CAG నివేదికలో కొన్ని తీవ్రమైన లోపాలు నమోదయ్యాయి:వైద్య విభాగాల్లో మొత్తం సిబ్బంది ఖాళీలు 45 శాతంగా ఉన్నాయి.జనాభా ప్రమాణాలతో పోలిస్తే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల కొరత 69 శాతం, పీహెచ్‌సీ/యూపీహెచ్‌సీల కొరత 25 శాతం, సబ్‌సెంటర్లు/బస్తీ దవాఖానల కొరత 29 శాతంగా గుర్తించారు.అవసరమైన 35,004 ప్రభుత్వ పడకలకు బదులుగా 27,996 మాత్రమే ఉండటంతో 7,008 పడకల కొరత నమోదైంది.కొన్ని జిల్లా ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య పరికరాలు అందుబాటులో లేవని గుర్తించారు.ఈ నివేదిక 2022 వరకు ఉన్న పరిస్థితిని మాత్రమే ప్రతిబింబిస్తుంది; ప్రస్తుతం జరిగిన మెరుగుదలలను కొలవడానికి తాజా స్వతంత్ర పరిశీలన అవసరం. అయినా భవనం నిర్మించడమే ఆసుపత్రి నిర్మించడం కాదనే ముఖ్యమైన పాఠాన్ని ఈ నివేదిక తెలియజేస్తుంది. తెలంగాణ ఆరోగ్య వ్యవస్థపై CAG నివేదిక కొత్త ఆసుపత్రులు పేదలకు ఉపయోగపడతాయా? ఉపయోగపడతాయని ఆశించవచ్చు. తెలంగాణ ప్రభుత్వం కొత్త ఉస్మానియా ఆసుపత్రికి ₹3,000 కోట్ల ప్రాజెక్టు, నిమ్స్‌లో మరో 2,000 పడకలు, వరంగల్, ఆల్వాల్, ఎల్‌బీనగర్, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వేల పడకల ఆసుపత్రుల అభివృద్ధిని ప్రకటించింది. ఇవి పూర్తిస్థాయిలో పనిచేస్తే ప్రభుత్వ వైద్య రంగానికి గొప్ప బలం చేకూరుతుంది. తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రుల విస్తరణ ప్రకటన



### కానీ కొత్త ఆసుపత్రి పేదలకు నిజంగా ఉపయోగపడాలంటే:

ప్రారంభానికి ముందే అన్ని వైద్య, నర్సింగ్, పారామెడికల్ పోస్టులు భర్తీ చేయాలి.24 గంటల అత్యవసర, ట్రామా, కాలిన గాయాలు, విద్యుత్ ప్రమాదాలు, ఐసీయూ, రక్తనిధి సేవలు ఉండాలి.మందులు, పరీక్షలు, స్కానింగ్‌లు ఆసుపత్రిలోనే ఉచితంగా అందాలి.

బయట మందులు లేదా పరీక్షలు చేయించుకోవాలని బలవంతం చేయకూడదు.గ్రామీణ ఆసుపత్రుల నుంచి పెద్ద ఆసుపత్రులకు ఉచిత అంబులెన్స్, స్పష్టమైన రిఫరల్ వ్యవస్థ ఉండాలి.ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రాలు ప్రతి షిఫ్టులో పనిచేయాలి.అత్యవసర రోగిని కార్డు లేదా పత్రాలు లేవని తిరస్కరించకూడదు.పేద రోగుల సహాయకులకు తక్కువ ధరలో భోజనం, వసతి కల్పించాలి.అగ్నిమాపక వ్యవస్థ, విద్యుత్ భద్రత, జనరేటర్లు, ఆక్సిజన్, పరికరాల నిర్వహణ నిరంతరం ఉండాలి.రోగులతో కులం, మతం, ఆర్థిక స్థితి ఆధారంగా వివక్ష చూపకుండా గౌరవంగా వ్యవహరించాలి.ఆసుపత్రి పనితీరుపై ప్రజాప్రతినిధులు, వైద్య నిపుణులు, సామాజిక సంఘాలతో పర్యవేక్షణ కమిటీ ఉండాలి.

పడకల లభ్యత, మందుల నిల్వ, వైద్యుల హాజరు, శస్త్రచికిత్సల నిరీక్షణ సమయం, ఫిర్యాదుల పరిష్కారం వంటి వివరాలను ఆన్‌లైన్‌లో ప్రకటించాలి.

### ఆరోగ్యశ్రీ ఒక్కటే పరిష్కారమా?

ఆరోగ్యశ్రీ వంటి పథకాలు పెద్ద శస్త్రచికిత్సలు, క్యాన్సర్, గుండె, కిడ్నీ వంటి తీవ్రమైన వ్యాధులకు ఎంతో అవసరం. కానీ ఆరోగ్యశ్రీ మాత్రమే సంపూర్ణ ప్రభుత్వ వైద్యం కాదు.

### పేద కుటుంబాలు ఎక్కువగా ఖర్చు చేసేది:

జ్వరం, మధుమేహం, రక్తపోటు వంటి సాధారణ, దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతినెలా కొనాల్సిన మందులకు

చిన్న పరీక్షలు, స్కానింగ్‌లకుగర్భిణుల పరీక్షలు, పిల్లల వైద్యానికి దంత, కంటి, మానసిక ఆరోగ్య సేవలకు ఆసుపత్రి ప్రయాణం, ఫాలోఅప్‌కు కాబట్టి పెద్ద కార్పొరేట్ చికిత్సలతో పాటు పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు, పీహెచ్‌సీలు, ఏరియా మరియు జిల్లా ఆసుపత్రులను బలోపేతం చేయడం అత్యంత ముఖ్యం. జాతీయ ఆరోగ్య విధానం కూడా ప్రాథమిక వైద్యానికి ఆరోగ్య బడ్జెట్‌లో రెండొంతుల వరకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తుంది. సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ లక్ష్యాలు

### వైద్యం డబ్బుతో కొనుక్కోవడమేనా?

డబ్బున్నవారికే మంచి వైద్యం, పేదవారికి కేవలం ఎదురుచూపులు అనే పరిస్థితి నాగరిక సమాజానికి తగదు. ప్రైవేట్ వైద్యరంగం అవసరమే; కానీ ప్రజల ప్రాణాలు పూర్తిగా మార్కెట్ ధరలపై ఆధారపడకూడదు.2021–22 జాతీయ ఆరోగ్య ఖాతాల ప్రకారం దేశ మొత్తం ఆరోగ్య వ్యయంలో ప్రజలు తమ జేబు నుంచి భరించిన వాటా 39.4 శాతం. తెలంగాణలో అది 37.6 శాతంగా నమోదైంది. గతంతో పోలిస్తే తగ్గినా, కుటుంబాలపై ఇంకా గణనీయమైన భారం ఉందని అర్థం. జాతీయ ఆరోగ్య వ్యయ వివరాలు చివరి మాట ప్రభుత్వ ఆసుపత్రి పేదవాడికి ఇచ్చే దానం కాదు——అతను చెల్లించిన పన్నుకు, అతని పౌరసత్వానికి లభించాల్సిన హక్కు. గొప్ప భవనాలు నిర్మించడం అభివృద్ధిలో మొదటి అడుగు మాత్రమే. ఆ భవనంలో వైద్యుడు, నర్సు, మందు, పరీక్ష, పడక, పరిశుభ్రత, భద్రత, మానవత్వం అందుబాటులో ఉన్నప్పుడే అది నిజమైన ఆసుపత్రి అవుతుంది.ప్రాణం ముందు పేద–ధనిక భేదం ఉండకూడదు.

**డబ్బు లేకపోవడం వల్ల చికిత్స ఆగకూడదు. వైద్యం వ్యాపారం కావచ్చు——కానీ ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యతగానే ఉండాలి.**

**మీ నక్క యాదగిరి**

## కరీంనగర్‌లో ఘనంగా

# అస్మిత ఖేలో ఇండియా సిటీ లెవల్ రగ్బీ టోర్నమెంట్

- **క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతుంది: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 09:** యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు, ముఖ్యంగా బాలికలను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న అస్మిత ఖేలో ఇండియా సిటీ లెవల్ రగ్బీ టోర్నమెంట్ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రగ్బీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించిన మేయర్.. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశంలో గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు యువత, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఖేలో ఇండియా–అస్మిత వంటి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని మేయర్ తెలిపారు. మట్టిలోని మాణిక్యాలను గుర్తించి వారికి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలతో పాటు అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖేలో ఇండియా–అస్మిత వంటి కార్యక్రమాలను యువ క్రీడాకారులు, ముఖ్యంగా బాలికలు సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని మేయర్ ఆ కాంక్షించారు. క రీంనగర్ జిల్లాలో రగ్బీ క్రీడ అభివృద్ధికి రగ్బీ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా చేస్తున్న కృషిని మేయర్ అభినందించారు. ఇటువంటి పోటీల నిర్వహణ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే మంచి వేదిక లభిస్తుందని అన్నారు.ఈ టోర్నమెంట్‌లో వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రటరీ శివకృష్ణ, పెద్దపల్లి జిల్లా సెక్రటరీ రామకృష్ణ, సిద్దిపేట జిల్లా సెక్రటరీ అజయ్, రాజన్న సిరిసిల్ల జిల్లా సెక్రటరీ హనుమంతు, జగిత్యాల జిల్లా సెక్రటరీ మహిపాల్, వెంకటేశ్వర హాస్పిటల్ అడ్మిన్ వెంకటేశ్వర్లు, రగ్బీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.









# హెచ్ఎండీఏ నియోపోలిస్, గోల్డెన్ మైల్ ఈ-వేలాల్లో ఆకర్షణీయమైన స్పందన, రికార్డు స్థాయి ఆసక్తి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) సెప్టెంబర్ 9, 2026న గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లాలోని కోకాపేట్ గ్రామ పరిధిలో ఉన్న నియోపోలిస్ లేఅవుట్ మరియు గోల్డెన్ మైల్ సైట్-1లోని విలువైన ప్లాట్లకు ఈ-వేలాలను నిర్వహించింది. ఈ వేలాలకు బిడ్డర్ల నుంచి విశేష స్పందన లభించింది.గోల్డెన్ మైల్ సైట్-1లోని 0.70 ఎకరాల ప్లాట్ కు అత్యంత భారీ స్పందన లభించింది. ఎకరాకు రూ.70 కోట్లుగా నిర్ణయించిన ప్రతిపాదిత అప్‌సెట్ ధరకు గాను, అత్యధిక బిడ్ ధర ఎకరాకు రూ.115 కోట్లుగా నమోదైంది. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలోని వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాల్లో ఉన్న ప్లాట్లకు కొనసాగుతున్న డిమాండ్‌కు ఇది నిదర్శనంగా నిలిచింది.నియోపోలిస్ లేఅవుట్‌లోని ప్లాట్ నంబర్ 17, 4.59 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దీనికి ఒకే ఒక్క బిడ్ దాఖలైంది. ఈ బిడ్ ధర ఎకరాకు రూ.120 కోట్లుగా నమోదైంది.ఈ రెండు ప్లాట్లు కోకాపేట్‌లో వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాల్లో ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్ (ORR), ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి మరియు HITEC సిటీ వంటి ప్రధాన ప్రాంతాలకు అద్భుతమైన రవాణా అనుసంధానం కలిగి ఉన్నాయి. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలోని అభివృద్ధి చెందిన గ్రోత్ కారిడార్‌లో వీటి స్థానం కారణంగా రియల్ ఎస్టేట్ అభివృద్ధి మరియు పెట్టుబడులకు వీటి ఆకర్షణ మరింత పెరుగుతోంది.

# దళితుల పట్ల బీఆర్ఎస్ నాయకుల వివక్ష మరోసారి బహిర్గతమైంది

- **దళితులు నిరసన తెలిపితే దాడులు.. ఆ తర్వాత శుద్ధీకరణ చేయడం దారుణం**
- **దళితులను ఓట్ల కోసం ఉపయోగించుకోవడమే కేసీఆర్ విధానం**
- **దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించే చర్యలను సహించేది లేదు**
- **శక్తి,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 9:**

దళితుల పట్ల బీఆర్ఎస్ నాయకుల వైఖరి మరోసారి బహిర్గతమైందని శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఫాంహౌస్ వద్ద దళితులు నిరసన తెలిపిన అనంతరం ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధీకరణ చేయడం అత్యంత బాధాకరమని అన్నారు. దళితులు అక్కడికి వెళ్లి డప్పులు కొడుతూ నిరసన తెలిపిన సమయంలో వారిపై దాడులు చేయడం, అనంతరం శుద్ధీకరణ చేయడం దళితుల పట్ల ఉన్న వివక్షను స్పష్టం చేస్తోందన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన సమయంలో దళితులు డప్పులు కొడితే సంతోషించిన కేసీఆర్.. ఇప్పుడు అదే దళితులు తమ ఆత్మగౌరవం కోసం నిరసన తెలుపుతుంటే శుద్ధీకరణ చేయించడం ఏమిటని ప్రశ్నించారు. దళితులు నిరసన తెలిపిన ప్రదేశాన్ని శుద్ధి చేయడం ద్వారా బీఆర్ఎస్ నాయకుల మనస్తత్వం ఏమిటో ప్రజలకు అర్థమైందన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. కేసీఆర్‌కు మొదటి నుంచీ దళితులను చిన్నచూపు చూడటం అలవాటేనని మంత్రి అన్నారు. ఒక దళితుడు ముఖ్యమంత్రి అయితాడు అని చెప్పి ఆ రోజులలో సోనియా గాంధీ గారు తెలంగాణ ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని అప్పట్లో హామీ ఇచ్చిన కేసీఆర్.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ మాటను నిలబెట్టుకోలేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్.. ఆ హామీని అమలు చేయలేదని మంత్రి అన్నారు. అప్పట్లో దళితులకు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి మరింత మందికి ప్రయోజనం కల్పించాలని తాను కోరినా కేసీఆర్ అంగీకరించలేదన్నారు. దళితులు పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు పెట్టుబడి సబ్సిడీ ఇవ్వాలని తాను అప్పట్లో గట్టిగా కోరినా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని మంత్రి అన్నారు. దళితులకు కాంట్రాక్టులు కల్పించాలని, చిన్న కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వాలని కోరినా అమలు చేయలేదని చెప్పారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డి లాంటి వారికి వేల కోట్ల రూపాయల విలువైన పనులు అప్పగించారని అన్నారు. రైతు బంధు పథకం విషయంలో కౌలు రైతులకు కూడా ప్రయోజనం కల్పించాలని తాను కోరినప్పుడు కేసీఆర్ తనపై ఆగ్రహం వ్యక్తం చేశారని మంత్రి గుర్తు చేశారు. చిన్న పార్టీగా ఉన్న బీఆర్ఎస్‌కు రూ.1,000 కోట్ల మేర విరాళాలు ఎలా వచ్చాయో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఆ పార్టీ నాయకులపై ఉందని మంత్రి అన్నారు. పదేళ్ల



పాలనలో బీఆర్ఎస్ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేసిందో ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లే అయిందని, ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉందని.. ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల్లో అహంకారం తగ్గలేదని మంత్రి అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని పలువురు సభ్యులు సూచించినప్పటికీ ఆ దిశగా వెళ్లకుండా శుద్ధీకరణ వంటి చర్యలకు పాల్పడటం బీఆర్ఎస్ నేతల మనస్తత్వాన్ని తెలియజేస్తోందన్నారు. తప్పు జరిగితే క్షమాపణ చెప్పడం పెద్ద విషయం కాదని సభ్యులు సూచించినా ఆ మార్గాన్ని వదిలి వివక్షకు తావిచ్చే చర్యలకు పాల్పడ్డారని అన్నారు.అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల విషయంలో జరిగిన ఘటనపైనా సమగ్ర దర్యాప్తు జరపాలని మంత్రి కోరారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులు ఎవరైనా సరే గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. ఘటన సమయంలో అక్కడ బీఆర్ఎస్ నాయకులే ఉన్నారని, అందువల్ల పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను తేల్చాల్సిన అవసరం ఉందన్నారు.

# కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ ఎప్పుడూ చెడు కోరుకోలేదు

- **ప్రతిపక్ష నేతలను గౌరవించడం కాంగ్రెస్ రాజకీయ సంస్కృతి: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 9:**

కేసీఆర్ అంటే కాంగ్రెస్ పార్టీకి గౌరవం ఉందని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటోందని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శాసనసభ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌కు ముఖ్యమంత్రి తర్వాత అంతటి భద్రతను ప్రభుత్వం కల్పిస్తోందని ఆయన తెలిపారు. ప్రతిపక్ష నేతలను గౌరవించడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ సంస్కృతిలో భాగమని, కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ ఏనాడూ చెడు కోరుకోలేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ రాజకీయ సంస్కృతికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, సీనియర్ నేత ఎస్. జైపాల్ రెడ్డి ఉదాహరణలని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వాజ్‌పేయి ఆరోగ్యం బాగోలేని సమయంలో అమెరికాకు పంపించి చికిత్స చేయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, జైపాల్ రెడ్డికి బైపాస్ సర్జరీ చేయించడంలోనూ కాంగ్రెస్ పార్టీ చొరవ చూపిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ బాత్‌రూమ్‌లో జారిపడిన ఘటనలోనూ ఆయనను గ్రీన్ ఛానల్ ద్వారా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించామని మహేష్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. కేసీఆర్ శాసనసభకు అరుదుగా హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం సరికాదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మీ ఇంటి సమస్యను కాంగ్రెస్ పార్టీకి ఆపాదించడం ఎంతవరకు న్యాయం? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి పిండప్రదానం చేయడం వంటి రాజకీయ చర్యలు సరికాదని, ఇలాంటి రాజకీయ సంస్కృతి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.

**క్షుద్ర పూజల ఆరోపణలపై వివరణ ఇవ్వాలి**



కేసీఆర్ ఆరోగ్యం చెడిపోవాలని హరీష్ రావు క్షుద్ర పూజలు చేయించారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ ఆరోపణలపై హరీష్ రావు ఇప్పటివరకు ఎందుకు వివరణ ఇవ్వలేదని ప్రశ్నించారు. కవిత చేసిన వ్యాఖ్యలను, ఆమె మాట్లాడిన వీడియో బైట్‌ను పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. క్షుద్ర పూజలు చేయించారన్న ఆరోపణలపై హరీష్ రావు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొంటూ, రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు తావివ్వకూడదన్నారు.

**దళితులకు అత్యున్నత పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌ది**

దళితులకు అత్యున్నత రాజ్యాంగ, రాజకీయ పదవులు కల్పించి గౌరవించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, ప్రతిపక్షాలను గౌరవించే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కొనసాగిస్తుందని తెలిపారు. రాజీవ్ గాంధీ హత్య కేసు నిందితుల విషయంలోనూ కాంగ్రెస్ కుటుంబం మానవతా దృక్పథాన్ని ప్రదర్శించిందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ మానవతా విలువలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.

# అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వీధి నాటకాలు: డా. కె. లక్ష్మణ్ ఫైర్

- **అసెంబ్లీలో కాంగ్రెస్ వైఫల్యాలు, బీఆర్ఎస్ అవినీతి బట్టబయలు కాకుండా ఇరు పార్టీలు కుమ్మక్కై 'దూప్ ఫైటింగ్' డ్రామాలు ఆడుతున్నాయి.**
- **కాంగ్రెస్ మార్క్ 'డైవర్షన్ పాలిటిక్స్'.. బీఆర్ఎస్ తరహా 'చీప్ పబ్లిసిటీ స్టంట్స్' చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు.**
- **తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన ఇందిరమ్మ ఎమర్జెన్సీ చీకటి రోజులను, పశ్చిమ బెంగాల్‌లోని మమతా బెనర్జీ నిరంకుశత్వాన్ని గుర్తుచేస్తోంది.**
- **6 గ్యారెంటీలు, 420 హామీలు అటకెక్కాయి; రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, 22/A భూ దందాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి.**
- **50 ఏళ్ల కాంగ్రెస్, పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధం.**

**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 09:**

తెలంగాణ శాసనసభ సమావేశాల తీరు అత్యంత జుగుప్సాకరంగా మారిందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ఎమ్మెల్యేలు బూతు పురాణాలు, వ్యక్తిగత దూషణలతో సభ హుందాతనాన్ని దిగజార్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తుంటే, ప్రతిపక్ష బీఆర్ఎస్ చౌకబారు పబ్లిసిటీ స్టంట్లతో డ్రామాలు ఆడుతోందని దుయ్యబట్టారు. ఈ రెండు పార్టీలు కుమ్మక్కై చేస్తున్న దూప్ ఫైటింగ్ వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రేవంత్ రెడ్డిలు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, నేడు వెయ్యి రోజులవుతున్నా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. నిరుద్యోగులకు ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ, నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ హామీలు గాలికి కొట్టుకుపోయాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 12,000 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెడితే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మరో రూ. 3,000 కోట్లు పెంచి మొత్తం రూ. 15,000 కోట్లకు చేర్చిందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ పేద విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని, ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ ఇవ్వకుండా, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ కూడా చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తోందని లక్ష్మణ్ మండిపడ్డారు.తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఒక రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థగా మారిందని డా.కె. లక్ష్మణ్ ఆరోపించారు. ఎటువంటి సర్వేలు, విచారణలు లేకుండా రాత్రికి రాత్రే దాదాపు కోటి ఎకరాల అసైన్డ్, ఎండోమెంట్ భూములు, మధ్యతరగతి ప్రజల స్థలాలను 22/A నిషేధిత జాబితాలోకి నెట్టేసి, కాంగ్రెస్ చోటామోటా నాయకులు, దళారులు గద్దల్లా వాలి సెటిల్మెంట్ల పేరిట భూదందాలు సాగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల రక్తాన్ని పీల్చి కూడబెట్టిన డబ్బు మూటలను ఢిల్లీకి కప్పంగా పంపిస్తూ రేవంత్ రెడ్డి తన కుర్చీని రెన్యూవల్ చేసుకుంటున్నారని విమర్శించారు.ప్రజా సమస్యలపై శాంతియుతంగా పోరాడుతున్న బీజేపీ నేతలను హౌస్ అరెస్టులు, అక్రమ కేసులు, లాఠీఛార్జీలతో అణచివేయాలని చూస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలన ఎమర్జెన్సీ నాటి ఇందిరమ్మ పాలనను, పశ్చిమ బెంగాల్‌లోని మమతా బెనర్జీ నిరంకుశత్వాన్ని తలపిస్తోందని హెచ్చరించారు. మమతా బెనర్జీ అరాచకాలకు బెంగాల్ ప్రజలు ఎలాగైతే ప్రజాస్వామ్యబద్ధంగా బుద్ధి చెప్పి అధికారం నుంచి దించివేశారో.. తెలంగాణలోనూ కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. అలాగే, బాధ్యతగల ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్ వైఖరిని తప్పుబడుతూ, ఇది ప్రజాతీర్పును, రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు.ఢిల్లీ పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక నల్ల బట్టలు వేసుకుని పారిపోయే రాహుల్ గాంధీ తీరుకు, ఇక్కడ తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరగకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న గందరగోళానికి ఏమాత్రం తేడా లేదని డా. లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉంటూ, ఇద్దరూ కలిసి నిబంధనల పేరిట బీడీ కట్టలపై 'పుర్రె గుర్తు' తెచ్చి తెలంగాణలోని లక్షలాది మంది బీడీ కార్మికుల ఉపాధిని దెబ్బతీశారే తప్ప రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, తెలంగాణ వచ్చాక పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఈ ప్రాంతానికి ఏం చేశాయో... గడచిన పదేళ్లలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందో అసెంబ్లీలోనైనా, పార్లమెంట్‌లోనైనా లేదా ఏదైనా బహిరంగ వేదికపైనైనా ముఖాముఖి చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ఉమ్మడి రాష్ట్రంలో యూపీఏ ప్రభుత్వం కేవలం రూ. 886 కోట్ల రైల్వే బడ్జెట్ ఇస్తే, మోదీ ప్రభుత్వం తెలంగాణకు రూ. 5,500 కోట్లు కేటాయించిందని తెలిపారు. కాజీపేట తయారీ యూనిట్, వరంగల్‌లో వందే భారత్ కోచ్ తయారీ, 5 వందే భారత్ రైళ్లు, దేశంలో మంజూరైన 7 హైస్పీడ్ రైళ్లలో 3 తెలంగాణకే ఇవ్వడం, అదనంగా 2 ఎయిర్‌పోర్టులు,



ఎయిమ్స్, ట్రైబల్ యూనివర్సిటీ, రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందించిందని స్పష్టం చేశారు. కుటుంబ పాలన, అవినీతి రాజకీయాలతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో 35 శాతం ఓట్లతో పాటు స్థానిక సంస్థల్లోనూ మేయర్, చైర్మన్ పీఠాలను గెలిపించి బీజేపీని ఆదరిస్తున్నారని డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన పూర్తికాగానే.. దేశవ్యాప్తంగా జరిగే జమిలి (ఏకకాల) ఎన్నికలతో పాటే తెలంగాణ అసెంబ్లీకి కూడా ఎన్నికలు వస్తాయని, అందులో బీజేపీ తిరుగులేని ప్రజాశక్తిగా అవతరించి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

# బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంపై పోరాడాలి

- **బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్**

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 9:**

శాసనసభలో అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించేందు కు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఏసీ సమావేశంలో అన్ని అంశాలను చర్చిస్తామని ఇప్పటికే స్పష్టంగా చెప్పినప్పటికీ, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఓపిక లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. బీఏసీ సమావేశం జరిగినప్పుడు సభలో చర్చించాల్సిన అన్ని అంశాలపై నిర్ణయం తీసుకుంటామని, ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు.బీజేపీలో అంతర్గతంగా నాయకత్వం కోసం పోటీ తీవ్రమవుతోందని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఒకరిని మించి మరొకరు మాట్లాడితే పార్టీలో తమ ప్రాబల్యం పెరుగుతుందని కొందరు భావిస్తున్నారని అన్నారు. మహేశ్వర్‌రెడ్డి కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో తన ఉనికిని చాటుకునేందుకు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బీజేపీ తన విధానాలను మార్చుకోనంత వరకు తెలంగాణలో ఆ పార్టీ ఎదుగుదల సాధ్యం కాదని మంత్రి అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులు, ప్రయోజనాల కోసం బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో బీజేపీ కేంద్ర నాయకత్వం తీసుకున్న వైఖరిపై రాష్ట్ర బీజేపీ నేతలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారి వైఖరిని, తెలంగాణ ఉద్యమం, అమరవీరుల పట్ల గతంలో వ్యక్తమైన వ్యాఖ్యలను కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలని సూచించారు. తెలంగాణకు సంబంధించిన నిధులు తీసుకురాలేకనే బీజేపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మంత్రి



ఆరోపించారు. పొరుగు రాష్ట్రాలకు కేంద్రం అందిస్తున్న నిధులు, తెలంగాణకు అందుతున్న నిధులను బీజేపీ రాష్ట్ర నాయకులు ఒకసారి బేరీజు వేసుకోవాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సుమారు 12 ఏళ్లుగా అధికా రంలో ఉందని గుర్తుచేసిన పొన్నం ప్రభాకర్, ఈ కాలంలో తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంపై ఎంతమేరకు పోరాడారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ఇలాంటి సమయంలో తెలంగాణకు కేంద్రం నుంచి అదనపు నిధులు తీసుకురావడానికి బీజేపీ నేతలు కృషి చేయాలని అన్నారు.తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రం నుంచి నిధులు, సహాయం తీసుకురావడంపై దృష్టి పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకోవడం సరికాదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం రాజకీయాలకు అతీతంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన బీజేపీ రాష్ట్ర నాయకులకు సూచించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది డ్రామా రాజకీయాలు: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**అభివృద్ధిని గాలికొదిలిన మంత్రులు**

ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ పరస్పరం కొట్లాడుకోవడం మినహా సాధించిందేమీ లేదని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి సీటు కోసం తాపత్రయపడటం తప్ప జిల్లా ప్రజల కోసం వారు చేసిందేమిటి అని నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పరిస్థితి ఘోరంగా తయారైందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఒక్క అసెంబ్లీ స్థానం కూడా గెలిచే అవకాశం లేదన్నారు. ఉమ్మడి జిల్లా మంత్రి భూదోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ ప్రధాని మోదీ ప్రభుత్వం ఇస్తున్నవేనని స్పష్టం చేశారు.

- **కేంద్రం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అందిన నిధులు, ప్రాజెక్టులు:**
- **భద్రాద్రి కొత్తగూడెంలో 7 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (EMRS) మంజూరు.**
- **పాల్వంచ ఇండస్ట్రియల్ పార్క్ అప్‌గ్రేడేషన్ కోసం కేంద్రం నుంచి రూ.8 కోట్ల గ్రాంటు.**
- **ఖమ్మంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే 5 ప్యాకేజీల కింద దాదాపు రూ.4 వేల కోట్ల వ్యయం.**
- **కోదాడ—ఖమ్మం—కావూరి రోడ్ (NH-365A) నిర్మాణానికి రూ.446 కోట్లు ఆమోదం.**
- **కొత్తగూడెం ఎయిర్ పోర్టు ఏర్పాటుకు కేంద్రం సుముఖత.**
- **ప్రసాద్ స్కీమ్‌లో భాగంగా భద్రాచలం సీతారామ చంద్రస్వామి అభివృద్ధికి రూ.41 కోట్లు కేటాయింపు.**
- **భద్రాచలం పాండురంగాపురం — మల్కాన్‌గిరి వరకు 174 కి.మీ. కొత్త రైల్వే లైన్ కోసం రూ.3,592 కోట్ల వ్యయానికి కేంద్రం ఆమోదం.**

**హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బండి సంజయ్ విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం, స్కూటీల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కుటుంబ దోపిడీ జరిగితే, నేడు కాంగ్రెస్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు కౌంటర్లు తెరిచి దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ రూ.6 లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 32 నెలల్లోనే రూ.3 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణ ప్రజల పరిస్థితిని పెనం నుంచి పొయ్యిలో పడేసిందని విమర్శించారు. 22ఏ నిషేధిత జాబితా పేరుతో కోటి ఎకరాల భూమిని చేర్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. పీఎం ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేయించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, మార్చబోమని ప్రభుత్వం మాట ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**బీజేపీ అధికారమే లక్ష్యం**

తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అసెంబ్లీలో పొలిటికల్ డ్రామాలతో కాలయాపన చేస్తున్నాయని బండి సంజయ్ దుయ్యబట్టారు. కేసీఆర్ అరాచకాలపై ఆనాడు పోరాడింది బీజేపీ మాత్రమేనని గుర్తుచేశారు. ఈసారి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. తమిళనాడులో విజయ్ తరహాలో తెలంగాణలోనూ గెలుపు వాతావరణం సృష్టిస్తామన్నారు. కార్యకర్తలు చిన్నచిన్న భేదాభిప్రాయాలు పక్కనపెట్టి, ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని, ముగ్గురు మంత్రులు రాజీనామా చేసేవరకు వదలొద్దని సూచించారు. తనపై 109 కేసులు పెట్టినా భయపడలేదని, బీజేపీ కార్యకర్తలకు కేసులు, జైళ్లు కొత్త కాదని, తెలంగాణలో కాషాయ జెండాను ఎగరేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు.


Ministry of Home Affairs
Government of India
सत्यमेव जयते
Union Home Ministry's
Vision for a
DRUG FREE INDIA
Azadi Ka Amrit Mahotsav
Healthy Youth | Safe Families | Stronger Nation
"Say NO to Drugs, Say YES to Life"
— Sri Amit Shah
Union Home Minister of India
DRUG FREE INDIA
Nasha Mukt Bharat
Union Home Ministry is committed to a Drug Free India
Let us work together to build a safe, healthy and prosperous nation by preventing substance abuse and supporting our youth.
Together for a Brighter Tomorrow
Ashwin Nallari Naidu
Management Consultant
S9 CONSULTING – Truth and Service
• Career Counselling
• Soft Skills Training
• P. O. S. H Training
• TVET NSDC Trainer from R. T. O – Australia
Working for a Safer & Healthier Society
Why Drug Free India?
Protects Health
Prevents addiction, mental stress and disease.
Strengthens Families
Builds trust, happiness and stability.
Empowers Youth
Keeps dreams alive and future bright.
Builds a Productive Society
More skilled, more jobs, more progress.
Join Hands for a
Drug Free India
Contact for Awareness Session
98491 94366
Let's Educate • Let's Prevent • Let's Build a Drug Free India
Drugs destroy dreams...
Choose Life!
IMPORTANT HELPLINES
TeleManas
14416
Mental Health Support
Cyber Crime
1930
Report Cyber Crimes
Drug Abuse / Nasha Mukt Abhiyaan
14446
Help & Rehabilitation
EAGLE Telangana
1908
Anti-Drug Helpline
All Purpose
112
Emergency Helpline
STOP DRUGS SAVE LIVES
DRUG FREE INDIA
Our Responsibility • Our Future
http://spanindiango.weebly.com
Contact: 98491 94366
Ashwin Nallari Naidu
UFERWAS team

## న్యూఢిల్లీలో జరిగిన 'సంసద్ రత్న' అవార్డుల

# కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి



- పార్టీల కన్నా పార్లమెంటరీ విలువలు ప్రధానం
- నేను రైతు కుటుంబం నుంచి ఈ స్థాయికి ఎదగడం.. భారత ప్రజాస్వామ్య గొప్పదనం
- పార్లమెంటు, అసెంబ్లీల్లో.. సభ్యుల ప్రవర్తనలో మార్పురావాలి
- 'సంసద్ రత్న' అవార్డుల కార్యక్రమంలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ వెలుతురు 9 సెప్టెంబర్, 2026:**

పార్టీల కన్నా పార్లమెంటరీ విలువలే ప్రధానం. అప్పుడే ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంటుపై ప్రజల్లో నమ్మకం, గౌరవం పెరుగుతుంది. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయాలి.. ప్రశ్నించాలి.. సమస్యలను లేవనెత్తాలి. అంతేకానీ చట్టసభలు నడవకుండా అడ్డుకోవడం సరికాదు. ఒకప్పటి రాజకీయాలు చాలా హుందాగా ఉండేవి. కానీ ఈ తరం రాజకీయాలు, రాజకీయ విలువలు దిగజారుతున్నాయి. ఇది భవిష్యత్ తరాలకు తప్పుడు సందేశాన్ని ఇచ్చినట్లవుతుంది.ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యవహార శైలి అప్రజాస్వామికంగా ఉంది. చొక్కాలు విప్పామని ఒక పార్టీ, విప్పించామని మరోపార్టీ సంబరపడుతోంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటు తెస్తుంది. ప్రజలు రాజకీయ నాయకుల ప్రవర్తనను నిశితంగా గమనిస్తుంటారు. అందుకే శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు హుందాగా ప్రవర్తించాల్సిన అవసరం ఉంది.ఒక రైతు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నేను ఇవాళ ఈ స్థాయికి వస్తానని ఎప్పుడూ అనుకోలేదు. ఇదంతా ప్రజాస్వామ్యం గొప్పతనం వల్లే సాధ్యమైంది. చట్టసభల్లో అటల్ బిహారీ వాజపేయి, పీవీ నరసింహారావు, మొరార్జీ దేశాయ్ లాంటి ఎందరో మహానుభావుల ప్రసంగాలు వింటూ రాజకీయాల్లోకి అడుగుపెట్టాను. నా జీవితంలో ఏనాడూ అసెంబ్లీ వెల్ లోకి అడుగుపెట్టలేదు. అసెంబ్లీ సమావేశాలకు ఒకరోజు కూడా గైర్హాజరు కాలేదు. తొలిరోజు నుంచి మొన్నటి పార్లమెంటు వర్షాకాల సమావేశాల వరకు సెషన్ నడిచిన ప్రతిరోజూ సభకు హాజరయ్యాను.పార్లమెంటులో ప్రభుత్వ, ప్రతిపక్షాల మధ్య అభిప్రాయ భేదాలుండటం సహజం. ప్రభుత్వం తీరు నచ్చకపోతే





విపక్షాలు.. సునిశితంగా విమర్శించాలి (స్పీక్ ఔట్).. లేదంటే వాకౌట్ చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెబుతుండేవారు. కానీ.. ఇటీవలి కాలంలో పరిస్థితులు మారిపోయాయి. స్పీకౌట్, వాకౌట్ కు బదులుగా.. పార్లమెంటులో గందరగోళం సృష్టించడంపైనే విపక్షాలు దృష్టిసారించాయి. వేర్వేరు నదులన్నీ సముద్రంలో కలిసినట్టు.. వివిధ పార్టీలు, వివిధ సిద్ధాంతాలతో రాజకీయాల్లోకి, చట్టసభల్లోకి వచ్చిన వారు.. ప్రజాసమస్యలపై కలసి పనిచేయాలి తప్ప.. పార్లమెంటును, అసెంబ్లీని స్తంభింపజేస్తే అది ప్రజలను అగౌరవపరిచినట్లే.ప్రజల్లో రాజకీయ చైతన్యం ఉంటుంది.. ఇటీవలి కాలంలో సోషల్ మీడియా ప్రభావంతో.. వివిధ అంశాలపై అవగాహన కూడా పెరిగింది. అన్నీ ఆలోచించే.. వారు ప్రజాప్రతినిధులను ఎన్నుకొంటున్నారు. వారి నమ్మకానికి తగ్గట్టుగా వారికి సేవ చేయడం, దేశ ప్రయోజనాలను దృష్టిలో



పెట్టుకోవడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలి. పార్టీల సిద్ధాంతాలు వేరైనా దేశానికి సంబంధించిన అంశాలపై అన్ని పార్టీలు ఏక తాటిపైకి రావాలని అబ్దుల్ కలాం పిలుపునిచ్చేవారు. ప్రతి పార్టీ కూడా అంతర్జాతీయ వేదికలపై జాతీయ అంశాలపై మాట్లాడేటప్పుడు మన దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసేలా వ్యవహరించాలి. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ వ్యవస్థలపై విమర్శలు, నిందలు వేయడం సరికాదు. రాజకీయాలకు అతీతంగా ఈ వ్యవస్థలు పనిచేస్తాయి. అనవసరమైన విమర్శలు చేసి.. ప్రజల్లో ఈ వ్యవస్థలపై నమ్మకం పోగొట్టొద్దు.ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 16 మంది వివిధ పార్టీలకు చెందిన ఎంపీలకు 'సంసద్ రత్న' అవార్డులు అందజేశారు. కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత్ మజూందార్, మాజీ సీజేఐ బీఆర్ గవాయ్, మాజీ మంత్రి హన్సరాజ్ గంగారాం ఆహిర్, సీనియర్ పార్లమెంటు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ - కాజీపేట్ మధ్యన మల్టీట్రాకింగ్ రైల్వేలైన్ నిర్మాణానికి ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

- హర్షం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 09:**

గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి అధ్యక్షతన బుధవారం రోజున ఢిల్లీలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో సికింద్రాబాద్ – కాజీపేట్ మధ్యన మల్టీట్రాకింగ్ రైల్వేలైన్ తో పాటు 5 మల్టీట్రాకింగ్ రైల్వే లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలుపుతూ కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. రూ. 2,418 కోట్ల అంచనా వ్యయంతో 110 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ మల్టీ ట్రాకింగ్ రైల్వే లైన్ వలన రైళ్ల ట్రాఫిక్ తగ్గడంతో పాటుగా రైళ్ల సమయపాలన మెరుగుపడనుంది. మరోవైపు సరుకు రవాణా రైళ్లు కూడా త్వరగా గమ్యస్థానాలకు చేరుకోవడంతో ఇంధనం ఆదా అవడంతోపాటు ఫ్రైట్ ఛార్జీలు తగ్గుతాయి. ఈ మల్టీ ట్రాకింగ్ రైల్వే లైన్ తో సంవత్సరానికి 9.83 మిలియన్ టన్నుల సరుకును అదనంగా రవాణా చేయవచ్చు. ఇందులో బొగ్గు 7.06 మిలియన్ టన్నులు, ఐరన్ ఓర్ 0.73 మిలియన్ టన్నులు, ఆహారధాన్యాలు 0.65 మిలియన్ టన్నులు, సిమెంట్ 0.13 మిలియన్ టన్నులు అదనంగా రవాణా చేయవచ్చు. సికింద్రాబాద్ – కాజీపేట్ మధ్యన అందుబాటులోకి రానున్న ఈ రైల్వే లైన్ ద్వారా విజయవాడ, ముంబయి మార్గాలలో మెరుగైన రైలు ప్రయాణాలు సాగించడానికి మార్గం సుగమం అవుతుంది. అంతేకాకుండా ఈ మార్గంలో ఉన్న యాదాద్రి, స్వర్ణగిరి, సురేంద్రగిరి ఆలయాలను సందర్శించే భక్తులకు, భువనగిరి కోటను సందర్శించే పర్యాటకులకు కూడా ఈ మల్టీ ట్రాకింగ్ రైల్వే లైన్ అనుకూలంగా మారనుంది. సికింద్రాబాద్ – కాజీపేట్ మధ్యన మల్టీట్రాకింగ్ రైల్వేలైన్ నిర్మాణానికి ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రధానమంత్రి మోదీ గారికి, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రైల్వే బడ్జెట్ కేటాయింపులు 21 రెట్లు పెరిగాయని, గత 12 సంవత్సరాల కాలంలో రూ. 36,286 కోట్లను తెలంగాణకు కేటాయించినట్లు తెలియజేశారు. దీంతోపాటుగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో దాదాపు రూ. 50 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుపుకుంటున్నాయని, మరో రూ. 50 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ఫైనల్ లొకేషన్ సర్వే జరుగుతోందని పేర్కొన్నారు. రైల్వే లైన్లతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వేస్టేషన్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు, ప్రస్తుతం 42 రైల్వేస్టేషన్లలో దాదాపు రూ. 3,000 కోట్లతో అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పించి అమృత్ భారత్ స్టేషన్లుగా తీర్చిదిద్దుతున్నామని, ఇందులో పనులు పూర్తయిన 6 రైల్వేస్టేషన్లను ప్రధానమంత్రి మోదీ గారు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలియజేశారు. తెలంగాణ ప్రజల చిరకాల కోరిక అయిన కాజీపేట్ రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ తో సహా మోదీ నేతృత్వంలో తెలంగాణ రైల్వేల ముఖచిత్రంలో సమూల మార్పులు చోటు చేసుకున్నాయని, రాబోయే రోజులలో రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామని అన్నారు.

# ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 9:**

గాంధీ భవన్‌లో బుధవారం నిర్వహించిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను ఆయన ప్రత్యక్షంగా కలుసుకుని, వారి సమస్యలు, వినతులను తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందిన వినతులను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు, సంబంధిత సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధి



కారులను ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ చర్యలు చేపట్టారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని,



వాటి పరిష్కారానికి కృషి చేయడమే ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# గడీల పాలనపై గర్జించిన ధిక్కార పతాకం చాకలి ఐలమ్మ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

గడీల పాలనకు, దొరల అహంకారానికి వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అణచివేత, దమనకాండకు వ్యతిరేకంగా ఆ మహనీయురాలు ఎగరేసిన ధిక్కార పతాకం తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి (10-09-2026) సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన నివాళి తెలిపారు. దాదాపు 80 ఏళ్ల క్రితమే తెలంగాణ గడ్డపై దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటానికి జంగ్ సైరన్ మోగించారని సీఎం గుర్తు చేశారు. సమ్మక్క–సారక్క, చాకలి ఐలమ్మ వంటి వీర మహిళల స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని



ముఖ్యమంత్రి తెలిపారు. వారి ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు కూడా ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

# అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా ఉల్లాస్ మేళాలో తెలంగాణ స్టాల్ కు విశేష ప్రశంసలు



**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 09:**

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా జవహర్ బాల్ భవన్, న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ మేళా (ULLAS Mela – నవ భారత సాక్షరతా కార్యక్రమం) లో తెలంగాణ రాష్ట్రం స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది.గౌరవ అడిషనల్ సెక్రటరీ మేడం అర్చనా శర్మ అవస్తి IAS గారు తెలంగాణ రాష్ట్రం స్టాల్ ను సందర్శించి, తెలంగాణలో ఉల్లాస్ పనితీరు బాగా ఉన్నదని ప్రశంసించారు. తెలంగాణలోని లంబాడీ జానపద సంస్కృతి, స్థానిక గిరిజన సాక్షరతా కార్యకలాపాలను వీక్షించి, మహిళా వాలంటీర్లు నిర్వహిస్తున్న అక్షరాస్యత కార్యక్రమాలను అభినందించారు.గౌరవ CNCL ప్రొఫెసర్ ఉషా శర్మ గారు మాట్లాడుతూ, ఉన్నత విద్యా విద్యార్థులను సైతం ఉల్లాస్ వాలంటీర్స్ గా తీసుకొని వారి ద్వారా అక్షరాస్యత అభివృద్ధికి కృషి చేయమని తెలిపారు.

**సక్సెస్ స్టోరీ - రాజేశ్వరి అభినందన:**

కాశిపేట్ మండలంలోని లంబడీ తాండాకు చెందిన వాలంటీర్ రాజేశ్వరి 312 మంది గ్రామస్థులను అక్షరాస్యులుగా చేసినందుకు గాను, అదనంగా 32 మందికి ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ నేర్పించినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ సక్సెస్ స్టోరీగా ఇంటర్వ్యూ తీసుకోవడం జరిగింది.

**సాంస్కృతిక కార్యక్రమాలు:**

తదుపరి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా లంబాడీ నృత్య ప్రదర్శన, బతుకమ్మ, బోనాలు, పోతురాజు ప్రదర్శన మొదలైనవాటిని డెప్యూటీ డైరెక్టర్ పురుషోత్తం గారి ఆధ్వర్యంలో DRP శాంఖరి, శైలజ, రాజేశ్వరి, కవిత, జ్యోతి, భూమమ్మ, రాజు, హరి లాల్ ప్రదర్శించారు.డెప్యూటీ డైరెక్టర్ జనరల్ మొహమ్మద్ నుమాన్ గారు మాట్లాడుతూ, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రానికి ఉల్లాస్ ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని తెలిపారు. వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, విభిన్న పద్ధతులు ఈ మేళా ద్వారా వీక్షించడం వలన వారి పద్ధతులు, కార్యక్రమాలు మనం కూడా పాటించడం వలన అవుట్ పుట్ మెరుగు అవుతుందని తెలియజేశారు.రంగారెడ్డి జిల్లా డెప్యూటీ డైరెక్టర్ అనిత మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఢిల్లీలో ఉల్లాస్ సంబరాలలో ఎన్నో రాష్ట్రాల సక్సెస్ స్టోరీలు విన్న తర్వాత ఏర్పడిన ఉత్సాహంతో తెలంగాణ టీం ఉల్లాస్ కార్యక్రమంలో మరింత ఉత్సాహంగా పాల్గొంటుందని తెలిపారు.



# 5 రాష్ట్రాల ఎన్నికల వేళ.. భాజపాకు రూ.1,473 కోట్లు

ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యధిక నిధులు (Polls Fund) పొందిన పార్టీల్లో భాజపా (BJP) అగ్రస్థానంలో నిలిచింది. ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్, అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి శాసన సభలకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భాజపాకు భారీగా నిధులు అందినట్లు ఎన్నికల సంఘానికి సమర్పించిన వ్యయ నివేదికలో వెల్లడైంది. దీని ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక్క భాజపా కేంద్ర కార్యాలయానికి రూ.1,473 కోట్ల మేర నిధులు రాగా.. కాంగ్రెస్ పార్టీకి కేంద్ర, రాష్ట్ర విభాగాల నుంచి వచ్చిన మొత్తం రూ.207కోట్లుగా ఉంది. అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి ఎన్నికలకు సంబంధించిన కాంగ్రెస్ (Congress) సమగ్ర వ్యయ నివేదిక (Expenditure Report) ఇదివరకే వెలువడింది. మార్చి 15నుంచి మే 6వరకు కొనసాగిన ఎన్నికల సమయంలో ఆ పార్టీ రూ. 207.17 కోట్ల ఆదాయాన్ని.. రూ.248.55 కోట్ల వ్యయాన్ని చూపించింది. దీనికి భిన్నంగా అదే సమయంలో భాజపా తన కేంద్ర కార్యాలయం నుంచే రూ. 1,472.8 కోట్లు వచ్చినట్లు నమోదు





చేసింది. కేరళ, పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు సంబంధించిన ఆ పార్టీ వ్యయ నివేదికలు ఇంకా బహిర్గతం కాలేదు. వాటితో కలిపితే ఆ పార్టీ మొత్తం ఆదాయం ఇంకా అధికంగానే ఉండే అవకాశముంది

# శాంటాక్లాజ్‌గా మారిన ట్రంప్.. సిబ్బందికి భారీగా గిఫ్టులు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (Donald Trump) తన సిబ్బందికి 45,000 డాలర్ల (సుమారు రూ.42 లక్షల) విలువైన గిఫ్టులు ఇచ్చారు. క్రిస్మస్ సమయంలో శాంటాక్లాజ్ బహుమతులు ఇచ్చినట్లుగా.. ట్రంప్ తన సన్నిహిత సిబ్బందిని ఆశ్చర్యపరిచారు. శ్వేత సౌధంలో తనకు సహకరించే నలుగురు సిబ్బందికి ఈ బహుమతులు ఇచ్చినట్లు పరిపాలన విభాగం విడుదల చేసిన ఖర్చుల లెక్కల్లో వెల్లడించారు.నివేదికల ప్రకారం.. ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ నటాలీ హార్ప్, కమ్యూనికేషన్స్ అడ్వైజర్ మార్గో మార్టిన్, ఓవల్ ఆఫీస్ ఆపరేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఛాంబర్‌లైన్ హారిస్‌కు ట్రంప్ 45,000 డాలర్ల చొప్పున కానుకలు (ఒక్కొక్కరికి) ఇచ్చారు. ఓవల్ ఆఫీస్ ఆపరేషన్స్ డైరెక్టర్ వాల్ట్ నౌటాకు 20,000 డాలర్ల విలువైన గిఫ్ట్ అందించారు. ఆ ఉద్యోగులకు ట్రంప్ ఇచ్చిన బహుమతులు వారి ప్రభుత్వ విధులకు సంబంధించినవి కావని.. నైతిక ప్రమాణాల



ప్రకారం అవి పూర్తిగా అనుమతించదగినవని వైట్ హౌస్ అధికారిక వర్గాలు వెల్లడించాయి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com